# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 26 జనవరి 2024 : పేజీలు 15


## పీలేరులో చంద్రబాబు బహిరంగ సభకు పనులు పరిశీలించిన నల్లారి

**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమ్మయ్య జిల్లాపీలేరు పట్టణ పరిసరాల్లో చంద్రబాబు చేపట్టే రా కదలిరా కార్యక్రమానికి పనులు వేగవంతం చేయాలని,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికోరారు. ఈ నెల27న శనివారం రాజంపేట పార్లమెంట్ పరిధి,పీలేరులో జరిగే బహిరంగ సభకు కడప ఎంపీ అభ్యర్థి శ్రీనివాసులు రెడ్డి,పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రా రెడ్డి, జనసేన పార్టీ రాయలసీమ కన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి లతోపాటు కిషోర్ కుమార్ రెడ్డి పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికనగా పనులు వేగవంతం చేయాలని టీడీపీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో కలకడ, పీలేరు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.



## మా గ్రామంలో ఇసుక క్వారీ ఎలా పెడతారు



4 పే

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే చింతల



3 పే

## సంపూర్ణ భూహక్కు పత్రాలు పంపిణీ



4 పే

# షర్మిలది ఒరిజినల్ కాంగ్రెస్ జగన్ ది నకిలీ కాంగ్రెస్

### -పిసిసి రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి



**రాయచోటి, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన ఓటమిని ఒప్పుకున్నందుకు ఆయనకు అభినంది స్తున్నాఅని మాజీ రాజ్యసభ సభ్యులు, పీసీసీ రాష్ట్ర మీడియా చైర్మన్, రాజంపేట పార్లమెంటరీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. గురువారం అన్నమయ్య డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ రాజకీయ లబ్ధి కోసమే రాష్ట్రాన్ని విడదీసిందని, గతంలో మా బాబాయిని మంత్రిని చేసి మాపై ప్రయోగించిందని, మళ్లీ మా కుటుంబాన్ని విడదీసేందుకు ప్రయత్నం చేస్తుందని, నా సోదరిని ఏపీ సిసి అధ్యక్షురాలు చేసి నాపై హస్తం గుర్తును బ్రహ్మాస్త్రం లాగ ప్రయోగిస్తుందని, విభజించి పాలించడమే కాంగ్రెస్ పార్టీ విధానం అని జగన్ రెడ్డి చెప్పడం హస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికిప్పుడు దిగిపోవాల్సి వచ్చినా నాకు బాధ లేదు సంతోషంగా దిగిపోతా అని చెప్పిన జగన్మోహన్ రెడ్డి గారడి మాటలు ప్రజలు ఇక నమ్మరని, ప్రజల నమ్మకమంతా ఇక షర్మిలమ్మ పైనే అని తులసి రెడ్డి చెప్పారు.యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ డూప్లికేట్ కాంగ్రెస్, ఎవరో నల్గొండ జిల్లాలో శివకుమార్ అనే అతను ఆ పార్టీ పేరు రిజిస్టర్ చేసుకుంటే దాన్ని నువ్వు కబ్జా చేసావ్ అన్నారు.రాజశేఖర్ రెడ్డిది, షర్మిలది ఒరిజినల్ కాంగ్రెస్, కానీ నీది మాత్రం నకిలీ కాంగ్రెస్. యువజన శ్రామిక రైతు కాంగ్రెస్అని పార్టీ పేరు చెప్పుకునే దమ్ము కూడా నీకు లేదని విమర్శించారు. నీకు రాజకీయ బిక్ష పెట్టిన పార్టీ కాంగ్రెస్, నీ తండ్రి సీఎం చేసిన పార్టీ కాంగ్రెస్, నీ బాబాయ్ ని ఎంపీ, ఎమ్మెల్సీ చేసిన పార్టీ కాంగ్రెస్. కాంగ్రెస్ పార్టీని తప్పు పట్టణం విమర్శించే నైతికత నీకు లేదన్నారు2012 డిసెంబర్ 28న ఆనాటి కేంద్ర హోమ్ మినిస్టర్ సుశీల్ కుమార్ షిండేకు వైకాపాలేఖ రాసింది.ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా ఆర్టికల్ చేయండి. వాళ్ళ సంతకాలు పెట్టి తొందరగా రాష్ట్రాన్ని విభజించండి అని చెప్పేసి లేఖ రాసింది వైకాపా కాదా? ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రేపు ఏపీలో జరిగే ఎన్నికల్లో ఒరిజినల్ కాంగ్రెస్ ఇన్-డూప్లికేట్ కాంగ్రెస్ అవుట్ అన్నారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు అల్లాబకష్, కన్వీనర్లు రాయచోటి పూల భాస్కర్, మదనపల్లి లీల శ్రీనివాస్, పీలేరు రెడ్డి సాహెబ్, రాజంపేట రామచంద్రారెడ్డి, పుంగనూరు సింగం రామకృష్ణారెడ్డి, తంబళ్లపల్లె సోమశేఖర్ రెడ్డి, పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీ, కాంగ్రెస్ వివిధ విభాగాల జిల్లా అధ్యక్షులు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్, చెన్న కృష్ణ, ఖాదర్ ఖాన్‌లు పాల్గొన్నారు.

## అక్కచెల్లెమ్మల ఆర్థిక అభివృద్ధికి జగనన్న కృషి

### -వైయస్సార్ నాలుగో విడత చెక్కుల పంపిణీలో ఎంపీ అవినాష్ రెడ్డి



**తొండూరు మేజర్ న్యూస్:** అక్క చెల్లెమ్మల ఆర్థిక అభివృద్ధికి జగనన్న అండగా నిలుస్తూ అనేక రంగాలలో మహిళలు రాణించేందుకు మహిళా సాధికారికత లక్ష్యంగా వైకాపా ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తొండూరు మండలం లో"వైయస్ఆర్ ఆసరా" నాలుగవ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమాలు ఎంపీ అవినాష్ రెడ్డి నిర్వహించారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసంకల్ప పాదయాత్రలో ఇచ్చినటువంటి హామీ మేరకు మహిళా సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ పొదుపు సంఘాల రుణాలను విడతలవారీగా అక్క చెల్లెమ్మల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని రానున్న కాలంలో మహిళా సాధికారికతకు జగనన్న ఆధ్వర్యంలో మరిన్ని అడుగులు పడతాయని కావున రానున్న కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలియజేశారు అనంతరం తొండూరు మరియు మల్లెల గ్రామాలలో

మిగతా 2లో

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

### -ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన వరం
### -18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా తప్పనిసరిగా నమోదు కావాలి
### -జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం రాయచోటి బంగ్లా వద్ద నున్న జూనియర్ కాలేజీ మైదానంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఓటరు చైతన్య అవగాహనా ర్యాలీని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జూనియర్ కాలేజి మైదానం నుంచి బంగ్లా కూడలి, ఠాణా, డా.బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే కూడలి మీదుగా మాసాపేటలోని సాయి శుభ కళ్యాణ మంటపం వరకు కొనసాగింది. ర్యాలీలో కళాశాల, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం కళ్యాణ మండపంలో

మిగతా 2లో

# వైయస్ జయమ్మ 18వ వర్ధంతి

## -నివాళులర్పించిన వైయస్ విజయమ్మ



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణంలోని డిగ్రీ కళాశాల రోడ్డులో ఉన్న వైయస్సార్ బరియల్ గ్రౌండ్‌లో వైయస్ రాజారెడ్డి సతీమణి వైయస్ జయమ్మ 18వ వర్ధంతి సందర్భంగా వైయస్ విజయమ్మ నివాళులర్పించారు. వైఎస్ జయమ్మ సమాధివద్ద పుష్పగుచ్చాలను ఉంచి నివాళులర్పించారు. అనంతరం చర్చిఫాదర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నివాళులర్పించిన వారిలో మాజీమంత్రి వైయస్ వివేకానంద రెడ్డి భార్య సౌభాగ్యమ్మ, శివప్రకాష్‌రెడ్డి, వైయస్ సుధాకర్ రెడ్డి, ఆనంద రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ హోల్ గంగాధర్ రెడ్డి తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రాజెక్ట్‌కు గండి-సాగునీరు వృధా..



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం చేలూరివాండ్లపల్లె పంచాయతీ పరిధిలోని దబ్బలగుట్టపల్లి ప్రాజెక్టు కు గండిపడి సాగునీరు వృధాగా ఏటిపాలవుతోంది. రెండు దశాబ్దాల క్రితం తంబళ్లపల్లి, చేలూరి వాండ్లపల్లి కు చెందిన భూములకు సాగునీరు అందించడానికి దబ్బల గుట్టపల్లి ప్రాజెక్ట్ నిర్మించారు. ఈ ప్రాజెక్టు నిండితే కుడి ఎడమ కాలువల ద్వారా సుమారు 600 ఎకరాలుకు పైగా సాగునీరు అందడంతో బాటు తంబళ్లపల్లెలో భూగర్భ జలాలు పెరిగి తాగునీటి సమస్య పరిష్కారమైంది. ఇలాంటి ప్రాజెక్ట్ లోని సాగునీరు గత వారం రోజులుగా రెండు చోట్ల గండిపడి నీరు వృధాగా పోతుంది. ఈ సాగునీటితో రబీ పంటలు సాగు చేసుకునే అవకాశం ఉంది. ఈ సమస్యను ఇరిగేషన్ అధికారులకు తెలిపిన పట్టించుకోకపోవడంతో ఆయకట్టు రైతులు కుమార్ నాయుడు, హరీష్ నాయుడు, శ్రీనివాసులు రెడ్డి, వెంకటరమణారెడ్డి, అప్పిరెడ్డి, సాంబశివారెడ్డి, ఎస్ వెంకటరమణారెడ్డి, విశ్వనాథరెడ్డి ల తోపాటు ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించకపోతే ఆందోళన చేయక తప్పదని హెచ్చరించారు.

# రోడ్డు భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలి

## -విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల పై అవగాహనా

**చెన్నూరు మేజర్ న్యూస్ :** రోడ్డు భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని అర్‌ఈపిఎల్ హెడ్ మదన్ మోహన్ అన్నారు.జాతీయ 35వ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2024లో భాగంగా చెన్నూరులోని శ్రీరాజరాజేశ్వరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆవరణంలో రాయలసీమ ఎక్స్ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పాఠశాల విద్యార్థులకు రోడ్డు సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం విద్యార్థులకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హైవేలో ప్రయాణం చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వాటి ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. హైవేలో టూ వీలర్ లో ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు. అలాగే కార్ డ్రైవింగ్ చేసేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా వాడాలని వాటి ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే సీటు బెల్టు,హెల్మెట్ ధరించకుంటే వాటి వలన జరుగే ప్రమాదాల గురించి విద్యార్థులకు విడియో రూపంలో చూపించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆర్‌ఈపిఎల్ ప్రాజెక్టు హెడ్ మదన్మోహన్ మాట్లాడుతూ యువత వారి ప్రయాణంలో వేగం తగ్గించుకొని ప్రయాణిస్తే హైవే యాక్సిడెంట్లు తగ్గించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తమవంతు బాధ్యత వహించాలని వివరించారు.మద్యం సేవించి,మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడుపొద్దన్నారు. వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో ఆపరేషన్ హెడ్ అరుణ్ రాజ్,రూట్ మేనేజర్ కొండలరావు,రూట్ ఆఫీసర్ కుదుపుద్దిన్ భాష,రూట్ ఆపరేషన్స్ సిబ్బంది,పాఠశాల డైరెక్టర్ కరస్పాండెంట్ డాక్టర్ రామసుబ్బమ్మ,సిబ్బంది పాల్గొన్నారు.




# అందరికీ వైద్యం అందించడమే జగన్ లక్ష్యం..!

## - వైయస్సార్ హెల్త్ క్లినిక్ ప్రారంభోత్సవం

## - ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

**దువ్వూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అందరికి వైద్యం అందించడమే సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని మైదుకూరు శాసనసభ్యులు శెట్టి పల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కాన గూడూరు గ్రామంలో వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనంను 21 లక్షల రూపాయలతో నిర్మించగా ఆ భవనంను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏఒక్కరు అనారోగ్యాల తో ఉండకుండా, ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి సచివాలయం నందు ఒక వైయస్సార్ హెల్త్ క్లినిక్ ను నిర్మించడం జరిగిందన్నారు. అక్కడే డాక్టర్ తో పాటు ఏఎన్ఎం లు పనిచేస్తారని, ఏ ఒక్కరికి చిన్న జబ్బు వచ్చినా తక్షణమే వైద్యం అందించడం లక్ష్యంగా పనిచేస్తారన్నారు. అనంతరం కానగూడూరు గ్రామంలో 101 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్క నిరుపేదకు రాష్ట్ర ప్రభుత్వం ఇండస్థలాలు మంజూరు చేసింది అన్నారు. పేదల కోసం వైయస్ జగన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి అందేయడమే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. బాబు ఎన్నికల్లో మీకు మేలు జరిగిందంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తప్పకుండా ఓట్లు వేసి తిరిగి జగన్ రెడ్డిని



ముఖ్యమంత్రి చేయాలని రఘురామిరెడ్డి పిలుపునిచ్చారు. అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఏమీ మాట్లాడలేక అర్థంలేని ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రిగా ఉండి చంద్రబాబు రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని ఆయన విమర్శించారు. భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ సంక్షేమ పథకాలు ఇవ్వడంలో ముందంజలో ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు సానేపల్లి భయపు రెడ్డి, సానేపల్లె కిరణ్ కుమార్ రెడ్డి, కామనూరు సురేంద్ర, సర్పంచ్ కోట్ల బీబీ, ఎంపీటీసీ సభ్యురాలు కామనూరు సుబ్బమ్మ, జిల్లెల్ల లక్ష్మిరెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, కోగటం వీరారెడ్డి,గోపిరెడ్డి ఓబులరెడ్డి,యెమిరెడ్డి ఎల్లారెడ్డి, తహసిల్దార్ రమాకుమారి, ఇన్చార్జి ఎంపీడీవో శివప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, వైద్యాధికారులు సురేష్ బాబు, రోషిణి, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం




**(మొదటి పేజీ తరువాయి)**ఓటరుగా నమోదు కావల్సిన ఆవశ్యకతపై అవగాహనా కార్యక్రమం నిర్వచించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన ఓ వరం. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన ఓటు హక్కుపైనా, ప్రజా స్వామ్య వ్యవస్థపైనా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా జాతీయఓటర్ల దినోత్సనాన్ని నిర్వహించడం జరుగుతుంది. మరింతమంది యువ ఓటర్లను రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ఓటరు చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్ల మన భవిష్యత్తును నిర్ణయించుకునే అధికారం, మన సంక్షేమాన్ని గురించి ఎంచుకునే హక్కు, ముఖ్యంగా ఒక మంచి ప్రజాప్రతినిధిని ఎన్నుకునే బాధ్యత ఇవన్నీ ఓటు హక్కు ద్వారా సాధించేవే. నోటు కోసం, మద్యం కోసం ఓటు హక్కు దుర్వినియోగం కారాదు. కొంతమంది ఓటు హక్కును వినియోగించుకోవడమే మానేశారు. ఇది ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రమాదకరం. ఓటు అనేది మన హక్కు మాత్రమే కాదు ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజలు అవగాహనతో ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఈ సందర్భంగా చాలా ఏళ్లుగా ఓటు హక్కును వినియోగించుకుంటున్న సీనియర్ సిటిజన్స్ ను జిల్లా ఇన్చార్జి కలెక్టర్, ఆర్డిఓ ఘనంగా సన్మానించారు. ఓటరుగా కొత్తగా నమోదైన యువ ఓటర్లకు ఎపిక్ కార్డులు అందజేశారు. ఓటరు జాబితాకు కృషిచేసిన బిఎల్వోలు, సూపర్వైజర్లు, వీఆర్వోలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రేమంత్ కుమార్, ఎంఈఓ వెంకట శివారెడ్డి, సుధాకర్ రెడ్డి, సాయి కళాశాల యాజమాన్యం శ్రీనివాసరాజు, కళాశాల, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అక్కచెల్లెమ్మల ఆర్థిక అభివృద్ధికి జగనన్న కృషి

**(మొదటి పేజీ తరువాయి)**నిర్మించినటువంటి గ్రామ సచివాలయం మరియు విలేజ్ క్లినిక్లను ఆయన ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి వైయస్ మధుసూధన్ రెడ్డి, పాడా ఓయస్డి అనిల్ కుమార్ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సమాజం పట్ల యువత బాధ్యతతో వ్యవహరించాలి

## -కౌన్సిలర్ మహేశ్వర్ రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్:** సేవ చేయాలనే తపన, సమాజం పట్ల బాధ్యతతో యువత వ్యవహరించాలని 32 వ వార్డు కౌన్సిలర్ మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల మండల పరిధి లోని యూనిట్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ పల్లె గ్రామ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు 25వ తేదీ నుండి 31 వ తేదీ వరకూ,ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ డా. వై. నాగేంద్రమ్మ గారి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణపల్లి గ్రామ కౌన్సిలర్ మూలి మహేశ్వర రెడ్డి విచ్చేసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి సేవ చేయాలనే తపన ఉండాలని, సమాజం పట్ల బాధ్యతతో మెలగాలని ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం వలన నాయకత్వ లక్షణాలు, పల్లె ప్రాంతాలలో నెలకొన్న సమస్యలు తెలుస్తాయని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్, డా .వై. నాగేంద్రమ్మ, కళాశాల ప్రిన్సిపాల్ బి.వెంకట సుబ్బయ్య సూచనల మేరకు, విద్యార్థులతో కలగలిసి వెళ్లడం వలన ఐకమత్యం పెరుగుతుందని అందరిలో ఎలా మెలగాలో తెలుస్తుందని, పల్లెప్రాంతాలలో సమస్యలు వాటి పరిష్కారాలు కనుగొనవచ్చు అని దానివలన కుటుంబం, సమాజం,సామాజిక బాధ్యత, వ్యక్తిత్వ వికాసం తెలుస్తాయని వరదలు విపత్తులు ప్రమాదాలు సంభవించినప్పుడు సహాయం చేసే గుణం ఏర్పడుతుందని తెలియజేశారు. ప్రతి విద్యార్థి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు వజ్రాయుధంతో సమానమని, సరైన వ్యక్తిని ఓటు ద్వారా ఎన్నుకోవాలని ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ప్రధానోపాధ్యాయురాలు మార్తమ్మ, డా. విజయ్ కుమార్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నల్లపురెడ్డి పల్లె గ్రామంలో యువరైతు ఆత్మహత్య



**పులివెందుల క్రైమ్ మేజర్ న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లి గ్రామంలోని కె నిఖిలేశ్వర్‌రెడ్డి సన్నాఫ్ కె చంద్రమోహనీశ్వర్ రెడ్డి అనే యువరైతు అప్పుల బాధ తట్టుకోలేక గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకోవడం జరిగింది. వివరాలు వెళితే దాదాపు కొన్ని సంవత్సరాల నుంచి పంటలు సరిగ్గా పండక పోవడం వలన చేసిన అప్పులు ఎలా తీర్చాలో దిక్కు తెలియక 24-01-2024న అనగా బుధవారం రోజున తన తోటలోని కలుపుకు కొట్టాల్సిన గడ్డి మందును తాను తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్య చేసుకున్న వెంటనే పులివెందుల పట్టణంలోని గంగిరెడ్డి సార్ హాస్పిటల్కు తీసుక వెళ్లడం జరిగింది. హాస్పిటల్ లోని డాక్టర్ ఫస్ట్ ఎయిడ్ చేసి అత్యవసర నిమిత్తం నంద్యాలలోని శాంతిరాం హాస్పిటల్ నందు చేర్పించవలసిందిగా డాక్టర్ రెఫర్ చేయడం జరిగింది. శాంతిరాం హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మరణించడం జరిగినది.

## సంక్షేమానికి నిలువెత్తు నిదర్శనం సీఎం జగన్మోహన్ రెడ్డి

**- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి..**



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని నల్లగుట్ట, ఉమా శంకర్ కాలనీ, త్యాగరాజు కాలనీ, వినాయక నగర్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి కి ముందుగా మహిళలు హారతులు తీసి, పూల మాల వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమానికి నిలువెత్తు నిదర్శనం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అని ప్రజల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. వీటిని కులమతాలకు అతీతంగా అందజేస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. గడపగడపకు కార్యక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ జరుగునటువంటి అభివృద్ధిని కేవలం నాలుగున్నరేళ్లలో చేసి చూపించామన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సంక్షేమ ధ్యేయంగా పని చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సాయి లీలాఉమామహేష్, ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎంపీడీవో పోలప్ప, జడ్పిటిసి మోహన్ రెడ్డి, మండల కన్వీనర్ మాధవరెడ్డి,సర్పంచ్లు రహమత్ బి, జయచంద్ర కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీలు,మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

**- సీనియర్ ఓటర్లకు సన్మానం - తహసిల్దార్ రమాకుమారి**



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొంది వినియోగించుకోవాలని దువ్వూరు తహసిల్దార్ రమాకుమారి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన దువ్వూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్నపోలింగ్ బూతులను తహసిల్దార్ రమాకుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్లు ఓటు వేసేందుకు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలాగే యువత ఇంకా ఎవ్వరైనా ఓటరు గా నమోదు కాకుంటే వారు వెంటనే నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటర్లను సన్మానించడంతో పాటు కొత్తగా ఓటు హక్కు పొందిన వారికి గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ అలీ ఖాన్, వీఆర్వో ఇరగంరెడ్డి రమణారెడ్డి, మండల ఓటర్ల అధికారి మధు, బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలో కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం నుండి మూడు రోడ్ల కూడలి వరకు తహసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్రతిఒక్కరు ఓటు హక్కు పొంది వినియోగించుకోవాలని, ఓటును దుర్వినియోగం చేసుకోరాదని, ఓటును డబ్బులకు అమ్ముకోరాదని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఓ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొంది ఓటు హక్కును వినియోగించుకొని రాజ్యాంగం కల్పించిన హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు ద్వారా ఓటరు తమకు నచ్చిన నాయకుని ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పోలప్ప, ఎంఈఓ వెంకటరమణ, బిఎల్వోలు, వీఆర్వోలు,కార్యదర్శులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు బాసటగా "వైఎస్ఆర్ ఆసరా"

**-ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి**

**చెన్నూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్ఆర్ ఆసరా పథకం లక్షలాది మంది స్వయం సహాయక సంఘాల మహిళల జీవితాలకు బాసటగా నిలుస్తుందని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. మండలంలోని చెన్నూరు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో గురువారం అధికారులు ఏర్పాటు చేసిన వైయస్ఆర్ ఆసరా నాల్గవ విడత సంబరాలల్లో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి డప్పు వాయిద్యాలతో డ్వాక్రా సంఘాల మహిళలు పూలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నాయకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆసరా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విపత్కర పరిస్థితుల్లో కూడా పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు సంక్షేమం అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డిదని అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ప్రతి పేద విద్యార్థి చదువుకోవాలనే సంకల్పంతో విద్య కోసం ఏ రాష్ట్రంలోని లేని విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పగడ్బందీగా అమలు చేస్తున్న పలు పథకాల్లో వైఎస్ఆర్ ఆసరా పథకం ఒకటని ప్రతి మహిళా ఆర్థిక స్వేచ్ఛ కలిగి ఉండాలని అందుకోసం మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్య ధ్యేయమని మహిళలకు స్వయం ఉపాధిలో ప్రోత్సాహం అందించాలన్నదే తమ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమన్నారు. అనంతరం మహిళా సంఘ సభ్యులకు వైఎస్సార్ ఆసరా పథకం నాల్గవ విడతలో భాగంగా మండలంలోని 562 స్వయం సహాయక సంఘాలలోని 5620 మంది సభ్యులకు



నాలుగు కోట్ల 15 లక్షల 36,501 రూపాయలు చెక్కును ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా మహిళలకు అందించారు. తమకు ఆర్థిక సహాయం చేసి ఆదుకొని మా కుటుంబాలలో వెలుగులు నింపిన జగనన్న చిత్రపటానికి డ్వాక్రా సంఘాల మహిళలు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించిన డ్వాక్రా సంఘాల మహిళలు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి,ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ జి.ఎన్.భాస్కర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు ఆర్‌విఎస్ ఆర్,ఉపాధ్యక్షులు ఆర్ఎస్ఆర్ చిన్నా,ముదిరెడ్డి సుబ్బారెడ్డి,ఎర్రసాని మోహన్ రెడ్డి,చిన్న పరిశ్రమల శాఖ డైరెక్టర్ సుబ్బారెడ్డి,సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి,శ్రీనివాస రాజు,టి.ఎన్ చంద్రారెడ్డి, సర్పంచులు తుంగా చంద్రశేఖర్ యాదవ్,సుదర్శన్ రెడ్డి,సొంట్టం నారాయణ రెడ్డి, కళ్యాణ్,ఎంపీటీసీలు నాగిరెడ్డి,నిరంజన్ రెడ్డి,పి.సి కేశవ రెడ్డి,మైనారిటీ నాయకులు హస్రత్,వారిష్,వసంత కుమారి,ఇంఛార్జి ఎంపిడిఓ శకుంతల,ఏపియం గంగాధర్,పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, మహిళ సమాఖ్య సిబ్బంది,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే చింతల

**కలికిరి మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా... కలికిరి సచివాలయం 1 పరిధిలో ఉన్న మెయిన్ బజార్, కోటవీధి, మసీద్ విధి, కొత్తపేట వీధి, మరియు బ్యాంక్ ఆఫ్ బరోడా సమీపంలోని పలు వీధులు,సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో నవరత్నాల పేరిట ప్రతి ఇంటికి ఏదో రకంగా ప్రతిఫలాలు అందాయని రాబోవు ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని మరొకసారి ముఖ్యమంత్రిని చేసి వైఎస్ఆర్సిపి పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను ఉద్దేశించి కోరారు. నాడు నేడు ద్వారా పాఠశాలలు అత్యాధునిక పద్ధతులలో బోధన, పిల్లలకు పోషక పదార్థాలు, ఎనిమిదో తరగతి చదువుతున్న వారికి లాప్టాప్ సౌకర్యం వైద్యరంగంలో వినూత్న పథకాలు ప్రవేశపెట్టి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఆరోగ్యశ్రీ కార్డుకు 25 లక్షల వరకు వర్తింప చేసే విధంగా చేసిన ఘనత మన వైయస్ జగన్మోహన్ రెడ్డి అని విద్యకు వైద్యకు మహిళలకు ప్రత్యేకంగా ఆర్థికంగా మహిళలు అభివృద్ధి చెందాలని సదుద్దేశంతో అనేక రకమైనటువంటి పథకాలను దాదాపు మహిళలకే వర్తింపజేసే



విధంగా చేయడం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని కనుక మరొకసారి ఈ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్, మైనార్టీ యూత్ వేంపల్లి ఫయాజ్, వేంపల్లి బావాజీ, మైనార్టీ జేఏసీ వ్యవస్థాపకులు హనీఫ్, ఎంపీడీవో గంగయ్య యాదవ్, తాసిల్దార్ భాగ్యలత, సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపిటిసిలు, బోగేస్, వార్డ్ నెంబర్ అజయ్, సర్పంచులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణ సంక్షేమ క్యాలెండరుని ఆవిష్కరణ

**ముద్దనూరు మేజర్ న్యూస్:** తాడేపల్లి వైస్సార్సీపీ పార్టీ కేంద్ర కార్యాలయం నందు నాయీబ్రాహ్మణ సంక్షేమ క్యాలెండరుని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ వైస్సార్సీపీ పార్టీ కేంద్ర కార్యాలయం ఇంచార్జి లేళ్ల అప్పి రెడ్డి, ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబెర్ సిద్దవటం యానాదయ్య, వైస్సార్ కడప జిల్లా నాయీబ్రాహ్మణ అధ్యక్షులు ఎమ్.గురప్ప ,పొదిలి సత్య నారాయణ, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కాపురపు శ్రీదేవి, వైస్సార్సీపీ పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకులు,రాష్ట్ర నాయబ్రాహ్మణ సోదరులు సోదరిమనులు పాల్గొన్నారు.



## ఎర్రచందనం దుంగలతో పాటు స్మగ్లర్ అరెస్ట్



**రామాపురం మేజర్ న్యూస్:** రాయచోటి రేంజర్ పరిధిలో రామపురం మండలం గువ్వల చెరువు తూర్పు భాగంలోని కొత్తిమడుగు బీట్ పరిధిలో గురువారం ఎర్రచందనం దుంగను తీసుకుని వెళ్తున్న స్మగ్లర్ సొక్క లింగం ను పట్టుకొని 20 కేజీలు విలువచేసే ఎర్రచందనం దొంగను స్వాధీనం చేసుకున్నట్లు. వంగిమల్ల సెక్షన్ ఆఫీసర్ ఎఫ్ఎస్ఓ జి. భరణి కుమార్ తెలిపారు. వివరాలకు వెళ్తే రామపురం మండలం గువ్వల చెరువు తూర్పు భాగంలోని కొత్తిమడుగుబీటులో రోజువారి డ్యూటిలో కుబింగ్ నిర్వహిస్తుండగా జీలో బావి ప్రదేశంలో సుమారు పదిమంది ఎర్రచందనం కూలీలు చెట్లను నరుకుతూ ఉండగా వారిని పట్టుకోవడానికి ప్రయత్నించగా ఒక వ్యక్తి పట్టుబడి 9 మంది పరాలైనట్లు ఆయన తెలిపారు అదుపులోకి తీసుకున్న వ్యక్తి తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా కు చెందిన సొక్కను అదుపులోకి తీసుకొని తన దగ్గర ఉన్న చందనం దొంగను గోడలని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఎర్రచందనం దొంగ బరువు 20 కేజీలు విలువ రూ 9343 రూపాయలు విలువ చేస్తుందని ఆయన తెలిపారు. అదుపులోకి తీసుకున్న ఎర్రచందనం స్మగ్లర్‌ను అరెస్ట్‌చేసి అదేరోజు తిరుపతి రెడ్ శాండల్ కోర్టుకు తరలించినట్లు తెలిపారు ఈ దాడిలో ఎఫ్ బి ఓ ఎస్ మహబూబ్ బాషా. బేస్ క్యాంప్ సిబ్బందిరమణ. రెడ్డయ్య. గుర్రయ్య .శ్రీనివాసులు.నాగ శేషు. శ్రీను. కొండయ్య. రెడ్డయ్య. జయరాం .తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ వైయస్సార్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా సుధా

**-నాపై నమ్మకం ఉంచి రెండోసారి అభ్యర్థిగా ప్రకటించినందుకు సీఎం, ఎంపీ, ఎమ్మెల్సీలకు ధన్యవాదములు -డాక్టర్ సుధా**



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** నన్నునమ్మి,నాపై నమ్మకంతో రెండవసారి బద్వేల్ నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశమిచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ,ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డిలకు ఎమ్మెల్యే డాక్టర్ సుధా ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఆశీస్సులతో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండవసారి డాక్టర్ సుధా ని ప్రకటించిన సందర్భంగా పోరుమామిళ్లలోని ఎమ్మెల్సీ స్వగృహంలో ఆయన ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సత్కరించడం జరిగింది. ఎమ్మెల్యే సుధా మాట్లాడుతూ ఎల్లప్పుడూ గోవింద్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ , ప్రతి ఒక్కరికి అండగా ఉంటూ, అందరి సహకారంతో బద్వేల్ నియోజకవర్గం లో వైసీపీ జెండాను ఎగురవేసి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కానుకగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రమణ రెడ్డి, పోరుమామిళ్ల వైస్ ఎంపీపీ సి.భాష , జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, బి కోడూరు జడ్పిటిసి దావీదు, మున్సిపల్ కన్వీనర్ సుందర రామిరెడ్డి, అట్లూరు కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, పోరుమామిళ్ల ఉప సర్పంచ్ రాళ్లపల్లి రవికుమార్, మండల కో ఆప్షన్ నెంబర్ అల్లా, ఎంపీటీసీలు గురప్ప, పోరుమామిళ్ల మండల జేఏసీ కన్వీనర్ రమణారెడ్డి, పోరుమామిళ్ల కలసపాడు,బి.కోడూరు కాశినాయన మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మా గ్రామంలో ఇసుక క్వారీ ఎలా పెడతారు

**-త్రాగునీటి సమస్య వస్తే ఎవరు చూస్తారు**

**-రాయచోటిలో ఎత్తు కొండి -ఇసుక జోలికి వస్తే తాటతీస్తాం**

**-తాటి గుంట్ల శ్రీధర్ రెడ్డి టిడిపి నాయకులు**



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలోని రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలంలోని రాగిమాని దీన్ని పల్లెసమీపాన ఉద్రిక్తత నెలకొంది. రాగిమానిదిన్నేపల్లె సమీపంలోని మాండవ్యనది లో నుండి ఇసుకను తరలించేందుకు



ప్రతిమ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు జెసిబీతో మాండవ్య నదిలోకి రహదారి ఏర్పాటు చేస్తుండగా చుట్టుపక్కల రైతులు, గ్రామస్తులు అడ్డుకున్నారు. మా ప్రాంతం నుండి ఇసుక ను తరలించొద్దు అంటూ రైతులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న టిడిపి మండల సీనియర్ నాయకుడు తాటికుంట్ల శ్రీధర్ రెడ్డి ఆ గ్రామ వైసిపి సర్పంచ్ నాగిరెడ్డి, టిడిపి మండల సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ అమర్నాథ్ వీఆర్డీఎస్ సంస్థ చైర్మన్ సురేంద్ర రెడ్డిలు రైతులకు మద్దతుగా నిలిచారు. అక్రమంగా ఇసుకను మండలంలో ఎక్కడ ఎత్తినా అక్కడి ప్రజలకు మండల టిడిపి సీనియర్ నాయకుడిగా తమ మద్దతు ఉంటుందని ఆయన సూచించారు. ఈనేపథ్యంలో వీరబల్లి ఎస్ఐ చంద్రమోహన్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ఆరా తీశారు. ఇసుకను జగనన్న కాలనీకి తరలిస్తున్నామని, తమకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయంటూ ప్రతిమ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఏది ఏమైనా ఇక్కడనుండి ఇసుకను తరలించొద్దంటూ రైతులు పట్టుబడ్డడంతో కంపెనీ ప్రతినిధులు అక్కడ నుండి మెల్లిగా హుడాయించారు. మాండవ్య నది పొడవునా నదికి ఇరువైపులా తమ భూములు ఉన్నాయని. త్రాగునీటి స్కీంలుతోపాటు సాగుఎక్కువగా ఉండడంతో నది నుండి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే నీటిమట్టం తగ్గుతుందని దీంతో తమకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ప్రజలు వాపోతున్నారు.

# సంపూర్ణ భూహక్కు పత్రాలు పంపిణీ



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె ఎంపీడీవో కార్యాలయంలో గురువారం తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి నిరుపేదల రైతులకు డికెటి భూముల సంపూర్ణ హక్కు పత్రాలను ఆయన పంపిణీ చేశారు.రాష్ట్రంలోని నిరుపేదలకు చెందిన అసైన్డ్, డి కే టి భూములకు సంపూర్ణ హక్కు కల్పించి సీఎం జగన్ రైతు బాంధవుడుగా నిలిచాడని ఎమ్మెల్యే కొనియాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడలేని విధంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు సృష్టించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. భూసంపూర్ణ హక్కు పొందిన నిరుపేద రైతులు పట్టా భూములతో సమానంగా భూమి విలువతో పాటు భవిష్యత్తులో రైతులకు అన్నివిధాలుగా ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులు ఈ భూములను అమ్ముకోకుండా వ్యవసాయం చేసుకొని అభివృద్ధి వైపు నడవాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి ఎవరు చేయలేదని తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధికోసం నేను పడిన శ్రమ ఏ నాయకుడు పడలేదని కులమతాలు, రాజకీయాలకతీతంగా ప్రతి గడపకు సంక్షేమం తోబాటు అభివృద్ధి చేసినట్లు తెలిపారు . గతంలో మీరు నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించారని మీ రుణం జన్మజన్మలకు తీర్చుకోలేనన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి మరో మారు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యేగా నాకు మరో మారు అవకాశం కల్పిస్తే తంబళ్లపల్లి చిత్రపటాన్ని రాష్ట్రస్థాయిలో నిలుపుతానన్నారు. నియోజకవర్గంలో సుమారు 15 వేల ఎకరాలు తంబళ్లపల్లి మండలంలో 4000 ఎకరాలకు పైగా భూములకు సంపూర్ణ హక్కు కల్పించినట్లు చెప్పారు. అనంతరం రైతు లబ్ధిదారులకు సంపూర్ణ హక్కు పత్రాలను పంపిణీ చేశారు. ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో సురేంద్రనాథ్, ఎంఈఓ త్యాగరాజు, మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, ఆర్ బి కె చైర్మన్ రెడ్డి మల్ రెడ్డి, మల్లయ్య కొండ చైర్మన్ కె.ఆర్ మల్రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ జమాల్ బాషా, సర్పంచ్ మైనుద్దీన్, వైస్ ప్రెసిడెంట్ కోటిరెడ్డి, ఎర్రగుండ్లపల్లి శివారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, వీఆర్వోలు, కార్యదర్శులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ప్రామాణికం

**-ఓటు హక్కు పై చైతన్యంతోనే సుపరిపాలన**

**-తెదేపా మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి**



**పులివెందుల మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ప్రామాణికమని ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై ఓటు హక్కును సద్వినియోగ పరుచుకుంటూనే సుపరిపాలన సాధ్యమవుతుందని పులివెందుల తెదేపా మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేస్తూ ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను తెలియజేసే ప్రయత్నం చేశారు వాటిలో భాగంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓపికగా జరగబోయే ఎన్నికలలో లైన్లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకోవాలని, అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలను అప్పుల ఊబిలోకి దించారని తొందరలో జరగబోయే ఎన్నికల్లో ఒక్కసారి ఆలోచించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామన్నారు. పులివెందుల నియోజకవర్గంలోని మేధావి వర్గం లైన్లో నిలబడి ఓటు వేసేందుకువెళ్తే మన ఓటును మనం వినియోగించుకోవచ్చని దొంగ ఓట్లు వేసేందుకు తావుండదని, రానున్న ఎన్నికల్లో దివ్యాంగులు వృద్ధులకు ఇంటి వద్ద ఓటు వేసే అవకాశాన్ని కల్పిస్తున్నారని గతంతో పోలిస్తే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు మెరుగుపడిన నేపథ్యంలో యువత ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని అలాగే పులివెందుల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డిని (బీటెక్ రవి) భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

# వైసిపి అరాచక ప్రభుత్వాన్ని గద్దించాలి : భూపేష్ రెడ్డి

**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని టీ సుంకేసుల గ్రామంలో గురువారం బాబు సురిటి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించిన జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఊపే సుబ్బిరామిరెడ్డి ఇంటింటి ప్రచారంలో భాగంగా రాష్ట్రంలో వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం మీద ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత మొదలైందని రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీకి సంపూర్ణ విజయం కలిగించిన సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంతో పాటు సొంత జిల్లా కూడా చేసింది ఏమీ లేద, సైకో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ జయరాం రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ బాధ్యతలు మోహన్ రెడ్డి, సుంకేసుల గ్రామ నాయకులు మల్లికార్జునరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఈశ్వరయ్య, వెంకటరమణ, లోకేష్, జయశంకర్ రెడ్డి,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతాంగ సమస్యలకు మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వ కృషి

**-ఆర్డీవో కార్యాలయ ప్రారంభోత్సవంలో కలెక్టర్ విజయరామరాజు ఎంపీ అవినాష్ రెడ్డి**



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల డివిజన్ పరిధిలోని రైతులకు ఎలాంటి వ్యయ ప్రయాసలు లేకుండా రెవెన్యూ సేవలు అందించే చర్యల్లో భాగంగా డివిజన్ పరిధిలోని ప్రజల చిరకాల ఆకాంక్ష అయినటువంటి ఆర్డీవో కార్యాలయ ప్రారంభోత్సవం శుభ పరిణామం అని జిల్లా కలెక్టర్ విజయరామరాజు మరియు ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందులలో నూతనంగా నిర్మించినటువంటి ఆర్డిఓ కార్యాలయాన్ని కలెక్టర్ విజయరామరాజు మరియు ఎంపీ అవినాష్ రెడ్డి ఆర్డిఓ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పులివెందుల ప్రజల చిరకాల ఆకాంక్ష ఎట్టకేలకు సాధ్యమైందని పులివెందుల రెవెన్యూ డివిజన్ గా ఏర్పడడమే కాకుండా దానికి మంచి కార్యాలయాన్ని నేడు ప్రారంభోత్సవాన్ని నిర్వహించుకోవడం డివిజన్ పరిధిలోని ప్రజలకు రైతాంగానికి త్వరితగతిన సేవలందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి కౌన్సిలర్ కిషోర్ మరియు ఆర్డీవో కార్యాలయ సిబ్బంది ఇతర వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆటో ఢీకొని యువకుని పరిస్థితి విషమం



**మదనపల్లి క్రైం మేజర్ న్యూస్ :**ఆటో ఢీకొని యువకుని పరిస్థితి విషమంగా మారిగా ఘటనపై పోలీసుల కథనం మేరకు వివరాలు మదనపల్లి మండలం సిటీయంపంచాయతీ, దయాలోల్లపల్లికి చెందిన ఉమాపతి(23) నిమ్మనపల్లి మండలంలోని బంధువుల ఇంటికి పశువుల పండుగకు వెళ్లాడు. తిరిగి రాత్రి 10గంటల ప్రాంతంలో వస్తుండగా మార్గ మధ్యంలోని గుండుపల్లి వద్ద ఆటో బైకును ఢీకొని ఉమాపతి కింద పడి తీవ్రంగా గాయపడగా స్టాకనికులు బాదితున్ని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షలు చేతనకు మెరుగైన వైద్యం అందించారు. పరిస్థితి మరింత విషమించడంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రియాకు వెళ్లాలని డాక్టర్లు సూచించడంతో కుటుంబీకులు అతన్ని తిరుపతి లోని రుయాకు తీసుకెళ్లారు. నిమ్మనపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జనసేన - టిడిపి కూటమి గెలుపుతోనే యువత భవిష్యత్తుకు భరోసా

– జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** జనసేన – టిడిపి కూటమి గెలుపుతోనే యువత భవిష్యత్తుకు భరోసా లభిస్తుందని మదనపల్లె జనసేన నాయకులు శ్రీరామాంజనేయులు పేర్కొన్నారు.నియోజకవర్గంలోని మదనపల్లె టౌన్,నిమ్మనపల్లి, రామసముద్రం మండలాల నుండి భారీ సంఖ్యలో జనసైనికులు సోను, అరవింద్,మణి,శివ,చక్రి,రేవణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో 50 మంది యువత చేరారు.వీరందరికీ కండువాలు కప్పి శ్రీరామాంజనేయులు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ,రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి వైపు నడిపించడానికి పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రయత్నాలకు యువత సహకరించాలని,2024 ఎన్నికల్లో పోటీ చేసే ఉమ్మడి అభ్యర్థులకు అండగా వుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె జనసేన నాయకులు రూపా,కుప్పాల శంకర,గంగాధర్,వినయ్, రంగనాథ్, యాసిన్, శేఖర్,ధరణి,సోను,అరవింద్,చక్రి,మణి,శివ,రేవణ్,వేణు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

– వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ



**వేముల మేజర్ న్యూస్ :** వేముల మండలం ప్రజలకు అధికారులకు నాయకులకు అలాగే మండలం లోని ప్రజా ప్రతినిదుల కు 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు లను వేముల ఎంపీపీ చల్లా గం గాదేవి వెంకట నారాయణ గురువారం సాయంకాలం ఒక ప్రకటనలో తెలిపారు. వేముల మండలంలోకి స్థానిక వేముల ఎంపిడిఓ కార్యాలయం నందు ఎంపీపీ కార్యాలయం లో వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ మండల వ్యాప్తం గా ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయ ల్లో 75 గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని పేర్కొన్నారు.ప్రతి భారతీయుడు కుల, మతం భేదం లేకుండా జరుపుకునే పండగల్లో రిపబ్లిక్ డే ఒకటి అని ,ఎందరో మహానుభావులు త్యాగ ఫలితమే నేడు మన కి గణతంత్ర దినోత్సవం అని ,ఈ రోజున, మన స్వేచ్ఛ ఐక్యత కోసం పోరాడిన మన వీరులను స్మరించుకుందాం అని తెలిపారు. మన పూర్వీకుల త్యాగాలను గౌరవించి ,బలమైన మరియు మరింత శాంతియుత భారతదేశాన్ని నిర్మించడానికి ప్రతిజ్ఞ చేద్దాం అని ,మన దేశపు త్రివర్ణ పతాకం ఎప్పుడూ గర్వంగా ఎగరాలి అని, అంతే కాకుండా మన దేశ బంగారువారసత్వాన్నిగుర్తు చేసుకుంటూ, భారతదేశంలో భాగమైనందుకుగర్వపడుతున్నాను అని వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చల్లా గంగాదేవి వెంకట నారాయణ అన్నారు.కావున ప్రతి ఒక్కరూ గణతంత్ర దినోత్సవ వేడుకలు ను ఘనంగా నిర్వహించాలని అలాగే ప్రతి ఒక్కరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను ఎంపీపీ తెలిపారు.

# కల్లుట్ల రేగడ పల్లె గ్రామాల్లో భవిష్యత్తు గారెంటీ కార్యక్రమం

ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూపేష్ రెడ్డిని గెలిపించాలి –తల్లి సరస్వతి దేవి



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారం కోస్తే అన్ని రకాలుగా ప్రతి ఒక్కరు లబ్ధి పొందచ్చని భూపేష్ తల్లి సరస్వతి దేవి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు గురువారం నియోజకవర్గంలోని మైలవరం మండల పరిధిలోగలమైలవరం మండలం కల్లుట్ల, రెగడపల్లె గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్ర మం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి తల్లి చది పిరాళ్ళ సరస్వతి ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూచంద్రబాబునాయుడు ముఖ్య మంత్రి అయితే మహిళలకు మహిళలకు ఆడబిడ్డ మీ ద్వారా నెలకు1500 రూపాయలు అందిస్తార న్నారు. దీపం పతం కింద ప్రతి కుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్లుఉచితంగా అందిస్తారన్నారు. మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తారన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడు నీ ముఖ్య మంత్రిగా,తన కొడుకును ఎమ్మెల్యేగా గెలిపించాలనికోరారు.ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి, కొం దయ్య యాదవ్, సూర్య పెద్దిరాజు, నారాయణరెడ్డి,పురుషోత్తంరెడ్డి, జగన్మోహన్ రెడ్డి,గిరిజారెడ్డి, నాగ శ్వరరావు, సుబ్బారాయుడు, ప్రసాద్, రాజశేఖర్‌రెడ్డి,అరున్‌వర్ధన్‌రెడ్డి, జర్మియా, రంగస్వామిరెడ్డి,రాజారెడ్డి, గురివిరెడ్డి, ఆచారి, లుకయ్య, యల్లయ్య,వెంకటేష్‌నాయుడు, రమేష్ నాయుడు, రవీంద్ర,కిట్టు,హరి,వెంకటరామిరెడ్డి,కరెంట్ సుబ్బు ,శ్రీరాములు,తెలుగుదేశంనాయకులు ,కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# క్యాట్ ఒలింపియాడ్ లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

**పులివెందుల మేజర్ న్యూస్:** జాతీయ స్థాయిలో నిర్వహించిన క్యాట్ నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ ఒలింపియాడ్ లెవెల్ -2పరీక్షల్లో పులివెందుల స్థానిక ఆర్ టి ఓఆఫీస్ పక్కన గల శ్రీ చైతన్య పాఠ శాలలో 36 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారనిప్రిన్సిపాల్‌వందనతెలిపారు. ప్రిన్సిపాల్ వందన మాట్లాడుతూ ఉత్తీర్ణులుఅయిన వారిలో 4విద్యా ర్థులు నగదు బహుమతి, మిగిలిన విద్యార్థులు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ పొందారని తెలిపారు. శ్రీ చైతన్య విద్యా సంస్థలఏజియంరమణయ్యమాట్లాడుతూప్రతిఒక్కవిద్యార్థి తన జ్ఞానాన్నిపెంపొందించుకోవడానికి అవకాశం ఉన్న ప్రతి టాలెంట్ టెస్ట్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజియం రమణయ్య, ప్రిన్సిపాల్ వందనఒలింపియాడ్‌లెవెల్-2 లో ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలోఅకాడమిక్‌డీన్‌శివకుమార్,కో-ఆర్డినేటర్ మురళీధర్, ఒలింపియాడ్ ఇంచార్జ్ మల్లికార్జున, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# హామీలన్నీ అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న వైసీపీ ప్రభుత్వం

– ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే రాచమల్లుశివప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానికపట్టణంలోని 7,8,9,14 వార్డులకు సంబంధించి ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమంలో పాల్గొని డ్వాక్రా అక్కాచెల్లెమ్మల కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. వైసీపీ ప్రభుత్వం డ్వాక్రా అక్కాచెల్లెమ్మల రుణ మాఫీ మాట నిలుపుకున్నదని స్పష్టం చేశారు. అనంతరం ఆసరా నాలగవ విడత నిధులు విడుదల చేశారని వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, ఏడో వార్డు కౌన్సిలర్ గుర్రం లావణ్య, 8వ వార్డు కౌన్సిలర్ రాగుల శాంతి, 9వ వార్డు కౌన్సిలర్ సత్యం, 14వ వార్డు కౌన్సిలర్ జిలాన్ భాషా, 24వ వార్డు కౌన్సిలర్ కమల్ భాషా, కో ఆప్షన్ సభ్యుడు మల్లికార్జున యాదవ్, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, పట్టణ అధ్యక్షురాలు కోనేటి సునంద, మున్సిపల్ అధికారులు, మెప్మా పీడీ కెజీయా, వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాల్లు, నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందాలి

ర్యాలీని ప్రారంభించిన ఆర్డిఓ వెంకటేశులు



ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఆర్డీవో

**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొంది వినియోగించుకోవాలని ఆర్డిఓ వెంకటేశులు పేర్కొన్నారు.గురువారం విద్యాధరి పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ఓటర్లు ఓటు వేసేందుకు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలాగే యువత ఇంకా ఎవ్వరైనా ఓటరుగా నమోదు కాకుంటే వారు వెంటనే నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ ర్యాలీ విద్యాదారి పాఠశాల నుండి శ్రీరాముల రోడ్డు మీదుగా వెంకటేశ్వర స్వామి గుడి వద్దకు చేరుకుని అక్కడి నుండి పూలంగల వరకు ఈ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్లడిప్యూటీ తాసిల్దార్ జగదీష్ ,కృష్ణమోహన్ స్వామి, కరెస్పాండెంట్ భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పీలేరు మండలంలో వైసీపీకి భారీ షాక్

వైసీపీ నుండి టీడీపీలోకి 60కుటుంబాలు చేరిక

కండువాలుకప్పి ఆహ్వానించిన టీడీపీ జాతీయనేత నల్లారి



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లాపీలేరులో వైసీపీకి భారీ షాక్ తగిలింది.నియోజకవర్గంలోవైసిపినుండిభారీగావరుసవలసలు మొదల య్యాయి. కలికిరిమండలంనగరిపల్లెతనస్వగ్రహంలోపీలేరు మండలం వేపులబైలు గ్రామంనుండి 60 కుటుంబాలు టీడీపీలో చేరడంతో, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి టీడీపీలోకి ఆహ్వానించి అందరికి కండువాలు కప్పారు. కిషోర్ కుమార్‌రెడ్డిమాట్లాడుతూ రాష్ట్రంలో వరుస వలసలతో టీడీపీలోకి రావడంతో వైసిపి నాయకుల వెన్నులో వణుకు పుట్టిందన్నారు.రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీకివచ్చేఎన్నికల్లోచంద్రబాబుకుముఖ్యమంత్రిచేయడమే లక్ష్యంగా ఉన్నారని, ఇకవైసిపిప్రభుత్వానికిఆఖరి ఎన్నికలు ఇవేనన్నారు. పీలేరు నియోజక వర్గంలో నల్లారికుటుంబంచేసినఅభివృద్ధి,మౌలికసదుపాయాలుచూసిఓట్లు వేసి గెలిపించానిఅన్నారు.అందరూధైర్యంగాఉండాలనిఅందరికి అండగా ఉంటామన్నారు.

# నందలూరు బాల వీరులు జయకేతనం

**నందలూరు మేజర్‌న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాలలోనీఇండోర్‌స్టేడియంనందు ఈనెల 20, 21వ తేదీలలో రాష్ట్రస్థాయి 37వ సబ్ జూనియర్స్, టైక్వాండో కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో మండల కేంద్రంలోని విస్డం స్కూల్ విద్యార్థులు ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచి నందలూరు కీర్తి ప్రతిష్టలు పెంపొందించారు. వలిమి మనోజ్ఞ సాయి సిల్వర్ మెడల్, నిర్వాన్ నందన్, ఎస్ మోక్షిత్, పి శ్రీనివాసులు, శ్రీ రూప, ఎస్ మౌలా వివిధ కేటగిరీలో విజయం సాధించి మెడల్స్, సర్టిఫికెట్ లు అందుకొన్నారు. ఈబాలవీరులనుఎస్సైమహమ్మద్ అబ్దుల్ జహీర్ అభినందించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ అలవరు తాయని అన్నారు. భవిష్యత్తులో వీరురాష్ట్ర,జాతీయస్థాయిలో మరిన్నిపథకాలుపొందాలనిఅన్నారు.విస్డం స్కూల్ కరస్పాండెంట్ వలిని రాధా, విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సీనియర్ కోచ్ వి. సుధాకర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



టైక్వాండో వీరులను అభినందిస్తున్న ఎస్సై

# ఇమాంబీ మల్లెలలో ప్రత్యేక ప్రార్థనలు

## వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి వై.షమీర్‌బాషా



**తొండూరు మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో కూడ సీఎం వైఎస్ జగన్ మళ్లీ సిఎం అవ్వాలని దేవుడి దయ ప్రజల ఆసీసులు ఎల్లప్పుడు ఆయనపై వుంటాయని కడప ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డి భారీ మెజారిటీతో గెలు పొందాలని మల్లెల ఇమాంబీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు వై.షామీర్ బాషా వారిమిత్రాబృందంపూజలునిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూమైనారిటీ లకు ఉన్నత స్టాయిలో పెట్టిన ఘనత సీయం వైఎస్ జగన్ అనివై.షమీర్‌బాషపేర్కొన్నారు కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంతగాని ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో గురువారం ఐదుమండలాలకుసంబంధించిన,కోడూరు, పుల్లంపేట,పెనగలూరు, చిట్వేల్, ఓబులవారిపల్లె నిరుపేద మహిళలుకు తెలుగు దేశం పార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు ఆధ్వర్యంలో నాగవరం ఆయన స్వగ్రామం నందు ప్రత్యేకించి మహిళలుకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, ఆయన తండ్రి డాక్టర్ చిన్న పుల్లయ్య జ్ఞాపకార్థంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ హాస్పిటల్ డాక్టర్ ,సిబ్బంది తిరుపతి వారిచే చికిత్స కొరకువోల్వోబస్సుద్వారాస్విమ్స్‌హాస్పిటల్‌కు పంపించారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్ నాయుడు, కస్తూరి దినేష్ నాయుడు, దళిత నాయకులు కూని చంద్రయ్య, హరి, శంకరయ్య టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జ్ ప్రవీణ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** స్థానిక తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జీ ప్రవీణ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మదర్ తెరిసా సేవా వృద్ధాశ్రమంలో వృద్ధులకు 41వ వార్డు టిడిపి ఇన్చార్జ్ శూలం శివప్రసాద్ యాదవ్, వికసిత ఫౌండేషన్ చైర్ పర్సన్ శూలం లక్ష్మీదేవి ఆధ్వర్యంలో అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రవీణ్ రెడ్డి అక్క హరిత రెడ్డి ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షురాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఆర్థిక సాధికారతకు చేయూత

## – దాల్మియా భారత్ ఫౌండేషన్, నాబార్డ్ భరోసా

## – కడపలో 'మై ప్యాడ్ మై రైట్' ప్రాజెక్టు ప్రారంభం




**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతంలోని మహిళలకు ఆర్థికంగా భరోసా ఇస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో రుతుక్రమ సమస్యల పరిష్కారానికి దాల్మియా భారత్ ఫౌండేషన్ (డీబీఎఫ్) నాబార్డ్ (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్), ఎన్ఏబీ ఫౌండేషన్ సహకారంతో 'మై ప్యాడ్' ప్రాజెక్ట్ కడప జిల్లాల్లో ప్రారంభించారు. ఋతుస్రావం సమ యంలో మహిళల పరిశుభ్రత అవసరాలకు సంబ ంధించిన ఈ క్లిష్టమైన సమస్యను పరిష్కరిస్తూ, మహిళలు జీవనోపాధి పొందేందుకు వీలుగా అధిక-నాణ్యత గల శానిటరీ న్యాప్‌కిన్‌లను రూపొ ందించడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. డీబీఎఫ్ యొక్క గ్రామ పరివర్తన్ కార్యక్రమం కింద, మైలవరం మండలం, చిన్నకొమెర్ల గ్రామంలో శానిటరీ న్యాప్‌కిన్ తయారీ యూనిట్ స్థాపించబడింది, ఇది 7 మంది మహిళల స్వయం-సహాయక బృందానికి ఆదాయాన్ని అందిస్తుంది. 1400 ప్యాడ్‌ల రోజువారీ ఉత్పత్తి సామర్థ్యంతో, యూనిట్ ఇటీవల ప్రారంభించినప్పటి నుండి పొరుగు గ్రామాలలో 100 ప్యాక్‌లను (ఒక్కొక్కటి 8 ముక్కలను కలిగి ఉంటుంది) సమర్థవంతంగా విక్రయిం చింది. దాల్మియా సిమెంట్ భారత్ లిమి టెడ్ యూనిట్ హెడ్ ముఖేష్ కుమార్ సిన్హా మాట్లాడుతూ "దాల్మియా భారత్ గ్రామీణ వర్గాల జీవితాలను సాధికారత పరివర్తనకు అంకితం చేసి, అందరికీ స్థిరమైన సంపన్నమైన భవిష్యత్తును అందించడానికి అంకితం చేయబడింది. సానుకూల మార్పు కోసం చోదక శక్తిగా పనిచేస్తూ, ఈ కమ్యూనిటీలలోని మహిళలను ఉద్ధరించడానికి మా దృష్టిని అంకితం చేస్తున్నాము. రుతుక్రమ పరిశుభ్రత మరియు మహిళా సాధికారత మధ్య ఉన్న లోతైన సంబంధాన్ని గుర్తిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు గౌరవం, విశ్వాసం సమానత్వాన్ని పెంపొందిం చడంలో సరైన పరిశు భ్రత వనరులను పొందడం ఒక కీలకమైన దశ అని మేము అర్థం చేసుకున్నాము. ఈ విజయ వంతమైన భాగస్వా మ్యానికిమేమునాబార్డ్ ,ఎన్ఏబీ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ఈ ప్రాంతంలోని అసంఖ్యాక మహిళలకు ప్రయోజనం చేకూరుస్తుం దని ఆశిస్తున్నాము. తయారీ సెటప్, సెమీ-ఆటోమేటెడ్ శానిటరీ ప్యాడ్ మేకింగ్ యూనిట్‌ను సారల్ డిజైన్, ముంబై, ఎన్ఏబీ ఫౌండేషన్ ద్వారా ఐ ఎస్ 5405 ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా అందించింది. 'మై ప్యాడ్ మై రైట్' అని లేబుల్ చేయబడిన ప్యాడ్‌లు నైతిక విధానాన్ని కలిగి ఉంటాయి. ఇందులో 0% రసాయన కంటెంట్, 95% బయోడిగ్రేడబిలిటీ మరియు నైతిక ప్రమాణాలకు పూర్తి నిబద్ధత ఉంటుంది. వారి ఔట్ రీచ్ వ్యూహంలో భాగంగా, శానిటరీ ప్యాడ్‌లు దాల్మియా సిమెంట్ కడప ప్లాంట్ యొక్క సహకార దుకాణం, ఎస్‌హెచ్‌జి ఫెడరేషన్ వ్యక్తులకు రిటైల్ విక్రయాలద్వారా అందుబాటులో ఉంటాయి. అంతే కాకుండా, కడపలో నాబార్డ్ నిర్వహించిన ఏడు రోజుల మేళాలోఒకవ్యూహాత్మక ఉనికిని స్థాపించారు, ఉత్పత్తినిప్రోత్సహించడానికిఒక వేదికను అందిం చారు. గ్రామపరివర్తన్‌కార్యక్రమం కింద, దాల్మియా భారత్ ఫౌండేషన్ స్థిరమైన పద్ధతులను ప్రోత్సహి ంచడం ద్వారా రైతులు, మహిళలు యువతకు సాధికారత కల్పించడానికి సమగ్ర విధానాన్ని అవలంబిం చింది. వ్యవసాయం, వ్యవసా యం-వ్యవసాయం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల కింద వివిధ స్థిరమైన కార్యక్రమాల ద్వారాగ్రామగృహా లలో ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహిం చడంఒకప్రాం తంలోని అట్టడుగు కుటుంబాల జీవన ప్రమా ణంలో గుణాత్మకమెరుగుదలను తీసుకురా వడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. అన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** గురువారం కలస పాడులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బాలుర) నందు ఎంతో ఆనందంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడమైనది పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మెర్సీమాలిని అధ్యక్షతన పూర్వ విద్యార్థుల దాతృత్వంతో దాదాపు ఐదు లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సభా వేదిక ఏర్పాటు చేయడమైనది ఎస్ఎస్‌సి 1977-78 బ్యాచ్ అనాటి బాల్య దశలో జరిగిన పాత జ్ఞాపకాలు గుర్తు తెచ్చుకొని అందరూఆనంద ఉత్సాహాలతో ఆనాడు చెప్పిన గురువర్యులకు ఘన సన్మానం చేసి గురువు ల ఆశీస్సులు తీసుకొని ధన్యులమని భావించి ఎంతో సంతోషపడ్డారు 1977-78 విద్యనబసించి హైదరాబాదు చెన్నై బెంగళూరు కర్నూలు వివిధ రంగాలలో స్థిరపడిన వారందరూ వచ్చేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినారు పై కార్యక్ర మాన్నిదిగ్విజయముచేయడంలో ఎంతో కష్టపడ్డారు 1) కామిశెట్టి సత్యనారాయణ 2) రమణారెడ్డి 3) మలిపెద్ది నారాయణరావు 4) పేరయ్య5) రాజ్ కుమార్6)అబ్బయ్య7)లలిత8) గీత 9) సుబ్బారావు 10) సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# మరొకసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ చేసుకోవాలి

## – గడపగడపలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** 2024 సంవత్సరంలో మరొకసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకుంటే రాష్ట్ర నియోజవర్గం ఎంతో అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు గురువారం జమ్మల మడుగు మునిసిపల్ పరిధిలోని 3వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ జనంతో మమేకమైన ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి ఈసందర్భంగా జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులనువివరిస్తూ,ప్రజలుసమ స్యలను తెలుసు కుంటూమరొకసారిజగనన్నను ముఖ్య మంత్రి గెలిపించుకోవలసిన భాద్యత మన అందరిదే అని తెలియచేశారు అంతేకాకుండా రాష్ట్రంలో వైఎస్ జగన్ ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి నెరవేర్చడం జరిగిందనిరాబోయేరోజుల్లోముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి అయితే మరి ఎంతో రాష్ట్ర ముందుకు పోతుందని అన్నారు చేనేతలకు బలహీన బడుగు వర్గాల కోసం ఎంతో కృషి చేస్తున్న వైఎస్ జగన్ ప్రజల కోసం ఎంతో ఆత్రుతతో పనిచేస్తున్నారని అన్నారు ప్రతి గడపకు తిరిగి జగనన్న ప్రవేశపెట్టిన పథకాలనువివరిస్తూఎమ్మెల్యేసుధీర్ రెడ్డి అహర్ని శలుకృషి చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శివమ్మ వైట్ చైర్మన్ సింగరయ్య వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# 28 నుంచి రాజంపేటలో జాతీయస్థాయి అండర్ 14 కబడ్డీ పోటీలను విజయవంతం చేయండి

## – డీఈవో పురుషోత్తం



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట ఇన్ఫాంట్ జీసస్ పాఠశాలలో ఈనెల 28 నుంచి జాతీయస్థాయి అండర్ 14 కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నామని ఈ పోటీలను విజయవంతం చేసేందుకు అటు అధికారులు ఇటు నేతలు సత్వర చర్యలు చేపట్టాలని డిఈఓ పురుషోత్తం, ఆర్ ఐ పి ఈ భానుమూర్తి రాజు, డిప్యూటీ డిఇఓ వరలక్ష్మీ ఎస్ జి ఎఫ్ సెక్రటరీ వసంతలు తెలిపారు. గురువారం కబడ్డీ పోటీల విజయ వంతం పై మీడియా సమావేశం నిర్వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా డీఈవో పురుషోత్తం మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో జాతీయస్థాయి అండర్ 14 కబడ్డీ పోటీలు మన అన్నమయ్య జిల్లాలోని రాజంపేటలో జరగడం గర్వకారణమని తెలిపారు. ఇంతకు పూర్వం జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించిన అనుభవంతో ఈ పోటీలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. దీనికి సంబంధించి దేశవ్యాప్తంగా ఉన్న 27 యూనిట్స్ పాల్గొంటున్నాయని, అదేవిధంగా 324 మంది క్రీడాకారులు హాజరవుతారని వివరించారు. క్రీడాకారులకు స్థానిక గర్ల్స్ హైస్కూల్లో ఇంటిగ్రేటెడ్ బీసీ హాస్టల్ లో ఇన్ఫాంట్ అకామిడేషన్ ఏర్పాటు చేసి అన్ని వసతులు కల్పించామని - తెలిపారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నార్త్ మరియు సౌత్ ఇండియా ఆహారాన్ని అందజేస్తున్నామని ప్రత్యేక హెల్త్ క్యాంపు, సానిటేషన్ కమిటీలు ఏర్పాటు చేశామని చెప్పారు మండల విద్యాశాఖఅధికారులు, ప్రధానోపాధ్యా యులతో 28 కమిటీలు ఏర్పాటు చేశామని చెప్పారు వీరందరూ కూడా కమిటీల బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని తెలియజేశారు. టీములతో పాటు వచ్చే అధికారులకు 40 లాడ్జిలు రూములు బుక్ చేశామని వివరించారు ఈ క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా మంత్రి బొత్స సత్య నారాయణ, సెక్రెటరీ సురేష్ కుమార్ హాజరవు తారని తెలి యజేశారు .27వ తేదీ సాయంత్రం రాజంపేట నగరంలో వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన క్రీడాకారులతో భారీ ర్యాలీని నిర్వహి స్తామని తెలియజేశారు. కావున స్థానిక నేతలు అధికారులు ప్రతి ఒక్కరూ ఈ క్రీడా పోటీ లనువిజయవంతం చేయాలి అన్నారు.

# ఓటు, మీ భద్రత, మీ బాధ్యత, మీ హక్కు : జాతీయ ఓటరు దినోత్సవం కార్యక్రమం



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** జాతీయఓటర్‌దినోత్సవం సందర్భంగా రాజంపేట లోని వైష్ణవి డిగ్రీ కళాశాల నందు మొదటగా ఓటు నమోదు చేసుకున్న నూతన ఓటర్లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దృశ్య వీక్షణం ద్వారా లైవ్ ప్రోగ్రాంద్వారావిద్యార్థిని విద్యార్థులతో మాట్లాడటం జరిగింది , ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ ఈశ్వర నాయుడు అధ్యక్షతన నిర్వహి ంచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు నమోదుతో, మీ హక్కును సక్రమంగా వినియోగిం చుకుని, నిస్వార్థ సైనికుడిగా ప్రజా స్వామ్య పరిరక్షణలో భాగ్యస్వాములు కావాలని వారు నూతన ఓటరుకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లా డుతూ ఓటు విలువను గుర్తిద్దాం....సంక్షేమ సారథికి మద్దతు ఇద్దాం... 18 ఏళ్ల నుండి ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోండి..అందరికీ జాతీయ ఓటరు దినోత్సవం శుభాకాంక్షలు వజ్రా యుధం చేతిలో ఉందని ఇంద్రుడు దేవతల రాజు కాలేదు దానిని ఎప్పుడు ఎలా దేని కోసం వాడాలో తెలుసుకున్నాడు కాబట్టి రాజుగా కీర్తించ బడ్డాడు.ఈ దేశపు యువత వజ్రాయుధం లాంటి ఓటుహక్కు నీ చేతిలో ఉంది సరిగ్గా ఉపయోగించి రాజు అవుతావో చిన్న చిన్న సరాదలకోసం, మత్తు కోసం నీ ఓటును తాకట్టు పెట్టి బానిస అవుతావొ నిర్ణయం నీదే ఒకటి మాత్రం నిజం నువ్వు తాకట్టు పెట్టిన నీ ఒక్కడి ఓటు నిన్ను మాత్రమే కాదు నీ చుట్టూ ఉన్న సమాజాన్ని,నీ కుటుంబాన్ని నీ బిడ్డల భవిష్యత్తును కూడా బానిసలుగా చేస్తుంది. కావున ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటును వినియోగిం చుకోవాలిఅలాగేచుట్టుపక్కల ఉన్న వారందరినీ కూడాఓటువినియోగించుకునే విధంగా యువతగా మన బాధ్యత వారందరినీ కూడా జాగృతం చేయాలని వారి సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం భారతీయజనతా యువ మోర్చా నాయకులు పి సూర్యచంద్ర ఆంజనేయులు యువతీ యువకులు పాల్గొన్నారు

# గుండ్ల బురుజులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

– హాజరైన టిడిపి నేత ఆర్.జె.వెంకటేష్



**నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ :** మండలంలోని గుండ్ల బురుజులో బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆధ్వర్యంలో బూతుఇంచార్జిలు సూగూరి గుర్రప్ప,విజయ్ కుమార్ తదితరులతో కలసి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీతో ప్రతి కుటుంబంలో చదువుకునే పిల్లలకు ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ అందజేస్తామని,18 సంవత్సరాల పైబడిన మహి ళలకి ఒక్కొక్కరికి రూ.20 వేలు చొప్పున అంద జేస్తామని,ప్రతి ఇంటికి సంవత్సరములు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరు గుతుంద న్నారు.మహిళా ప్రయాణికులకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పిస్తారని రైతు లకు పెట్టుబడి సాయం కింద ప్రతి సంవత్సరము 20వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.జగన్ పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైంద న్నారు.చేసిన పను లకు బిల్లులు చెల్లించకపోవ డంతో కాంట్రాక్టర్లు లబోదిబోమం టున్నారని, సర్పంచులు బిల్లులు వస్తాయో రావో అని దిగులు పడి ఉన్నారన్నారు.వీటిని దృష్టిలో ఉంచుకొని వచ్చే ఎన్నికలలోతెలుగుదేశం-జనసేన ప్రభుత్వ ఏర్పా టుకుప్రజలుసహకరించాలన్నారు.ఈ కార్యక్ర మంలోజంగిటిగుర్రప్ప,రమణ ,ముత్తుకూరు చంద్ర శేఖర్,చిన్నప్ప ఆచారి,శ్రీరాములు పాల్గొన్నారు.

# పీలేరులో జరిగే రా...కదలిరా సభను జయప్రదం చేయండి

– రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్



**కురబలకోట,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే రా...కదలిరా సభను జయప్రదం చేయాలని రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పిలుపునిచ్చారు.ఈ సంద ర్భంగా గురువారం అంగళ్లులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఈ భారీ బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారన్నారు.త్వరలో జరగ బోవు ఎన్నికల సంగ్రామానికి టిడిపి శ్రేణులను సమాయత్తం చేయడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు ఈ సభలను నిర్వహి స్తున్నారన్నారు. కావున రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని టీడీపీ నాయకులు కార్యకర్తలు బీసీ విభాగం రాష్ట్ర, పార్లమెంట్ నియోజకవర్గం, మండలం,గ్రామ కమిటీలు, అనుబంధ కమిటీలు, నందమూరి అభిమానులు, పవన్ కళ్యాణ్ అభిమా నులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అయూబ్ బాషా,పార్లమెంట్ బిసి సెల్ అధికార ప్రతినిధి సదాశివ, వెంకట రమణారెడ్డి,సోమశేఖర్,శివారెడ్డి,దాదంవారిపల్లి సర్పంచ్ డి.ఆర్.వెంకటరమణ,మాజీ ఎంపీపీ తిమ్మరాయుడు,కేసీ రామచంద్ర, మునింద్ర, దామోదర్ రెడ్డి,తెట్టు ఉపసర్పంచ్ భాస్కర్, జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.



# 70 అక్రమ మద్యం బాటిల్లు పట్టివేత

వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ వెంకట రమణ..

**వల్లూరు మేజర్ న్యూస్ :** గ్రామాలలో అక్రమంగా మద్యం అమ్ముతున్న స్థావురాలపై మెరుపు దాడులు చేస్తున్న వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ వెంకట రమణ, బుధవారం మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో 20, శీతోరుపల్లి గ్రామంలో 50, మొత్తం 70 అక్రమ బాటిల్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు, ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లా డుతూ అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, మండల పరిధిలో అక్రమాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# ఇష్టాను సారంగా రోడ్డు విస్తరణ పనులు

ఆర్భాటం తప్ప పనుల్లో పురోగతి లేదు- టిడిపి నాయకులు ధ్వజం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** అభివృద్ధిలో భాగంగా వేంపల్లె పట్టణ రోడ్ల విస్తరణ పనులు ఇష్టాను సారంగా జరుగుతున్నట్లు టిడిపి సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డిలు ఆరోపిం చారు. గురువారం వారు విలేకరులతో మాట్లా డుతూ వేంపల్లె పట్టణాభివృద్ధికి సంబంధించి రోడ్ల విస్తరణ కోసం 72 అడుగులు, అలాగే నాలుగు రోడ్ల కూడలి వద్ద 90 అడుగుల మేర ప్రభుత్వం నిర్ణయించిందని, కానీ అలా జరగలేదని విమర్శించారు. కూడలి వద్ద విగ్రహం ఏర్పాటుతో ఎక్కువ భాగం కూడలికే సరిపోయిందన్నారు. దీంతో జడ్పీ రూముల వద్దకు వచ్చేసరికి ఆ కొలతలు తగ్గించారని..మిగిలిన ఎక్కువ స్థలం మైనారిటీ, బీసీ వర్గాలకు చెందిన వారివి వెళ్లడం శోచనీయమన్నారు. ఎక్కువ స్థలం కోల్పోవడం వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. అంతేకా కుండా 20 అడుగుల మేర విగ్రహానికే కేటాయిం చారని, దీంతో ట్రాఫిక్ సమస్య కూడా తీవ్రమయ్యే పరిస్థితి దాపురిస్తుందన్నారు. ఆర్భాటాలు తప్ప పనుల్లో ఎలాంటి పురోగతి లేదని, ఏళ్లు గడుస్తు న్నప్పటికీ ఇంకా పూర్తి కాకపోవడం ప్రజాగ్రహానికి గురి చేస్తోందన్నారు. ఒకవైపు ట్రాఫిక్, మరోవైపు దుమ్ము ధూళితో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. అంతేకాకుండా నాలుగు రోడ్ల కూడలి వద్ద విగ్రహం ఏర్పాటు కాకుండా ట్రాఫిక్ హైలాండ్ ఏర్పాటు చేయాలని అధికార పార్టీ నాయకులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పివి రమణ, మోహన్ రెడ్డి, పూల అల్లాబకష్, మహబూబ్ షరీఫ్, శివయ్య, అమానుల్లా ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 23 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు

– అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 23 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించడం జరిగిందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి అన్నారు.గురువారం లయన్స్ కంటి ఆసుపత్రిలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు విజయ వంతంగా పూర్తి చేసుకొన్న వారికి వైద్యులు విజన్ టెస్టులు పూర్తి చేసిన అనంతరం జాగ్రత్తలు సూచించి,వారి ఇండ్లకు పంపడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఏకైక లక్ష్యం దృష్టి లోపాలను సరిచేసి కంటి వెలుగును అందించడమేనన్నారు.ఇందు లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకంగా కంటి పరీక్షల శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతొందని పేర్కొన్నారు.ఇందులో కంటి చూపు మందగించడం,శుక్లం వున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా లయన్స్ కంటి ఆసుపత్రి నందు శస్త్రచికిత్సలు చేయడం జరుగుతుందని వెల్లడించారు.ఈ సేవలను అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంజేఫ్ పిఆర్ఓ లయన్‌గౌతమ్ రెడ్డి,జీయస్టి సభ్యుడు లయన్ మహేష్,లయన్ వరలక్ష్మి,లయన్ సుధాకర్,లయన్ డాక్టర్ నివేదిత ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు వజ్రాయుధం లాంటిది




విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** ఓటు వజ్రాయుధం లాంటిదని దీని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవంను ఎన్.ఎస్.ఎస్‌యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రామమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఓటుతోనే రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి సాధ్యమని ఓటు వజ్రాయుధం లాంటిదని తెలిపారు.18 సంవత్సరాలునిండిన ప్రతి ఒక్కరూఓటరుగానమోదు చేసుకోని ఓటు హక్కును వినియోగించుకోవా లన్నారు. ప్రజాస్వామ్యానికి పునాది ఓటు అని నిజా యితీగాఓటువేసిప్రజాస్వామ్యాన్నికాపాడాలని అన్నారు.సమావేశ అనం తరం మానవహారాన్నిఏర్పాటుచేసివిద్యార్థులచేప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్ర మం లోకళాశాలఅధ్యాపకఅధ్యాపకేతరసిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వీయ బోధన పద్ధతులపై అధ్యాపకులకు శిక్షణ

ప్రిన్సిపల్ డాక్టర్ వి సలీం భాష..

**కడప మేజర్ న్యూస్ :** కమిషనర్ విద్యాశాఖ వారి ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు స్వీయ బోధన పద్ధతులపై సర్టిఫికెట్ కోర్సు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి సలీం బాషా తెలిపారు గురువారం కళాశాల నోడల్ రిసోర్స్ సెంటర్ (ఎన్ ఆర్ సి) ఆధ్వర్యంలో ఈ శిక్షణ జరిగిందన్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడమే అధ్యాపకుల యొక్క ప్రథమ కర్తవ్యం అన్నారుఇలాంటిశిక్షణ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొని శిక్షణ అనంతరం బోధనా విధానంలో నూతన పద్ధతులను ఉపయోగించాలన్నారు ఈ సర్టిఫికెట్ కోర్సు కార్యక్రమంలో కళాశాల ఎన్ ఆర్ సి కోఆర్డినేటర్ ఎం వి రమణయ్య మాస్టర్ ట్రైనర్ యుగ వాణి నాగేంద్ర సుబ్బారెడ్డి తో పాటు జిల్లాలోని వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఆయా సబ్జెక్టుల అధ్యాపకులు పాల్గొన్నారు..



# మహిళల సాధికారత జగనన్న లక్ష్యం

### ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కొరముట్ల వెల్లడి



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో కోడూ రు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొర ముట్ల శ్రీనివా సులు ఆసరా కార్యక్ర మాన్ని ప్రారంభిం చారు నేడు మహి ళలను లక్షాధికా రులు చేయాలని సంకల్పి ంచివారికి ఆర్థిక పరిపుష్టి చేకూర్చి వారిని లక్ష అధికా రులు చేయడానికి జగన్ ప్రయత్నిస్తున్నాడని అలాంటివారినితిరిగి 2024వ సంవత్సరంలో ముఖ్య మంత్రిగా చేయాలని ఎమ్మెల్యే కొర ముట్ల శ్రీనివాసులు తెలియజేశారు చిట్వేలి మండలంలో 443 ఎస్ హెచ్ జి లాకు 3.16 లక్షల రూపాయలు వైయస్సార్ ఆసరా నాలుగవ విడత కింద ప్రభుత్వం మండలానికి నిధులు విడుదల చేసిందని కాబట్టి అక్క చెల్లెమ్మలు తిరిగి వైఎస్ఆర్ ప్రభుత్వాన్ని ఆశ్వీ రదించండి అని ఆయనకోరారూ ఈ పథకం ద్వారా మహిళల్లో సాధికారతపెరుగుతుందని స్వయం సహాయక సంఘాల లోని మహిళల ఆర్థిక పురోగతి కి దోహదపడు తుంది ఆంధ్ర రాష్ట్రంలో మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడం మే కంకణంగా కట్టుకున్న జగన్ ఆసరా చేయూత సున్నా వడ్డీ పథకం ఎన్నో పథకాల ప్రవేశపెట్టి పేద మహి ళలకు సమాజంలో గౌరవాన్నిపెంపొందించారుమహిళల పక్షపాత ప్రభుత్వంగా అక్కా చెల్లెమ్మల జీవితంలో ఆర్థిక సామాజిక రాజకీయ చైతన్యాన్నికి కృషి చేస్తున్నారునేడు రాష్ట్రవ్యాప్తంగా అందిస్తున్న ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ పంజాబ్ సుకుమార్ రెడ్డి చిట్వేలు మండలం సీనియర్ నాయకులు ఎల్వి మోహన్ రెడ్డి ఎంపీపీ చంద్ర ఏరియా వెలుగు కోఆర్డినేటర్ నిరంజన్ఎంపీడీవో తాసిల్దార్ వెలుగు ఏపీఎం చంద్రకళ సీసీలు సుబ్రహ్మణ్యం మురళితదితరులు పాల్గొన్నారు


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# జాతీయ ఓటర్ దినోత్సవం వేడుకలు



**పెద్దమండ్యం, మేజర్ న్యూస్ :** పెద్దమండ్యం మండలంలో జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా కలిచెర్ల,పెద్ద మండెం, జడ్పీ హైస్కూల్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఓటర్ దినోత్సవ సందర్భంగా వివిధ పురవీధుల గుండా ప్లై కార్డులతో ఓటు హక్కు విలువను గూర్చి నినాదాలు చేశారు, పెద్దమండ్యం బస్టాండ్లో , మోడల్ స్కూల్ విద్యార్థులు కలిచెర్ల బస్టాండులో కలిచెర్ల హై స్కూల్ విద్యార్థులు, జూనియర్ కాలేజీ విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు ఓటు యొక్క విలువడి గూర్చి ప్రతి ఒక్కరూ తెలుసుకోనే విధంగా వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. సీనియర్ ఓటర్లకు పూలమాలవేసి శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రవి నాయక్, ఆర్ఐ రమేష్, ఎంఈఓ లు , మనోహర్,, గాజుల రామకృష్ణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రామానుజన్ నాయక్, కలిచెర్ల స్కూల్ హెచ్ఎం రామచంద్ర, జూని యర్ కాలేజ్ లెక్చరర్ లు రవీంద్ర, వెంకట నరసయ్య, ముస్తఫా, వీఆర్వోలు , నవాజ్, శ్రీనివాసులు నాయుడు, శ్రీరాములు శివ శంకర విద్యార్థులు పాల్గొన్నారు.




**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్.యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.శ్రీనివాసులు గారు తెలిపారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఓటు యొక్క విలువను తెలుసుకోవాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ప్రాధమిక హక్కైన ఓటును నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వైస్.ప్రిన్సిపల్.ఎల్.సుధీర, పి.ఆర్.ఒ.డా.సి.బాల నారాయణ,ఎన్.ఎస్.ఎస్.పి.ఒ. శ్రీనివాసులు, మండల బి.ఎల్.ఒ.లు అయిన ఎస్.బాబా ఫక్రుద్దీన్, ఎ.అనూష, ఆర్.తేజస్విని,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రంలో గురువారం కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జాతీయ ఓటర్ల దినోత్సవం పై ఎన్నికల అధికారి రాఘువేంద్ర, తహసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొంది ఓటు హక్కును వినియోగించుకొని రాజ్యా ంగం కల్పించిన హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు ద్వారా ఓటరు తమకు నచ్చిన నాయకుని ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడు కోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తంబళ్లపల్లె పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్రతిఒక్కరు ఓటు హక్కు పొంది వినియోగించుకోవాలని, ఓటును దుర్వినియోగం చేసుకోరాదని, ఓటును డబ్బులకు అమ్ముకోరాదని ప్ల కార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ త్యాగరాజు, వీఆర్వోలు రమణ, శ్రీరాములు, పూజారి వెంకటరమణ, మాధవరెడ్డి, భద్ర, కార్యదర్శిలు నరసింహులు, సోమశేఖర్, కంప్యూటర్ ఆపరేటర్ కిషోర్, దినకర్ విద్యార్థులు పాల్గొన్నారు.




## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

# ఉత్సవంగా 4 విడత వైయస్సార్ ఆసరా



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** పట్టణ శివార్లలోని ఎస్ వి కళ్యాణమండపం నందు వైయస్సార్ ఆసరా నాలుగో విడత పండుగ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జమ్మల మడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చంద్రబాబును విమర్శిస్తూ గత ప్రభుత్వ హయాంలో 700 పైగా హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ నెరవేర్చని ఘనత చంద్రబాబుకు దక్కుతుందని అలాగే తన కొడుకు లోకేష్ ఇప్పుడు అమెరికాలో జైల్లో ఉన్నాడని ఏ తప్పు చేయకపోతే నీ కొడుకు అమెరికాలో జైల్ లో ఎందుకు ఉన్నాడని విమర్శించాడు. అలాగే గత ప్రభుత్వ హయాంలో దేవగుడి కుటుంబం నియోజ కవర్గానికి చేసింది ఏం లేదని జగనన్న ప్రభుత్వంలో ఈరోజు యర్రగుంట్లలో నాలుగు లైన్ల రోడ్డు గానీ హాస్పిటల్ గానీ స్కూల్స్ గాని పశువుల హాస్పిటల్ గాని అన్నీ కూడా జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక చేసినవే అని విమర్శించారు. ఈ రాష్ట్రంలో వాలంటరీ వ్యవస్థ అద్భుతంగా పనిచేస్తుందని అని అన్నారు. జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య మాట్లాడుతూ అబద్ధపు మాటలు,మోసపూరితమాటలతో మోసపోవద్దని డాక్టర్ మహిళలకు సూచించారు. అనంతరం 10 కోట్ల93లక్షలమెగాచెక్కునుడ్వాక్రా మహిళా సంఘా లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య, మెప్మాప్రాజెక్ట్‌డైరెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి,నగరంలోని వార్డుకౌన్సిలర్లు,ఆయాగ్రామాలఎంపీటీసీలు సర్పం చులు, డ్వాక్రా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### పెన్షనర్ల సంఘం అధ్యక్షులు గోపాల్ రెడ్డి



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పెన్షనర్ల సంఘం అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డి.వికొండారెడ్డిలుడిమాండ్‌చేశారు. గురువారంస్థానిక తహసిల్దార్ కార్యాల యం వద్ద పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించాలని కోరుతూ వారు పెన్షనర్లతో కలిసి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పెన్షనర్ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఉప తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11వ పిఆర్సి లోనిఅదనపుక్వాంటం, పిఆర్సి బకాయిలు, డిఆర్ బకాయిలు, హెల్త్ కార్డులు, మెడికల్ రిమెంబర్ మెంట్ అంశాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరిం చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారా యణరెడ్డి, హరి చంద్రారెడ్డి,మునిరెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, శివరామిరెడ్డి, సుబ్బరాయుడు, భాస్కర్ రెడ్డి,అశ్వర్థ నారాయణరెడ్డి, శేషయ్య, రాజేశ్వర్ రెడ్డి, నీలకంఠారెడ్డి,రామ్మోహన్ రెడ్డి,ప్రహ్లాద రావు తదితరులు పాల్గొన్నారు.

# షాజహాన్ బాషా నేతృత్వంలో రా...కదలిరా సభకు తరలిరండి

## టిడిపి యువ నాయకులు షేక్ సైదు పిలుపు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఈనెల 27వ తేదీ అనగా (శనివారం) టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పీలేరులో జరగనున్న రా...కదలిరా సభకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని,ఈ కార్యక్రమానికి మదనపల్లి నియోజక వర్గం నుండి ఎమ్మెల్యే షాజహాన్ బాషా నేతృత్వంలో పెద్దసంఖ్యలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్తున్నట్లు టిడిపి యువ నాయకులు షేక్ సైదు పేర్కొ న్నారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీప స్తున్న వేళ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపేందుకు రా...కదలిరా పేరిట చంద్రబాబు పెద్ద ఎత్తున సభలు నిర్వహిస్తున్నారని,ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా,పీలేరులో ఈ సభ జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. అధికార వైకాపా పాలనతో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులు తొలగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల న్నారు.మదనపల్లి నియోజకవర్గంలో ప్రజలతో షాజహాన్ బాషాకి విడదీయ రాన్ని అనుబంధం ఉందన్నారు.త్వరలో జరగబోవు శాసనసభ ఎన్నికల్లో ఇటు మదనపల్లి నియోజకవర్గం,అటు రాష్ట్రవ్యాప్తంగా సైకిల్ సునామీ సృష్టిస్తుం దని,ఆ సునామీలో వైఎస్ఆర్సిపి కొట్టుకొనిపోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అదేవిధంగాపీలేరురా...కదలిరాభారీబహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలుపెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పౌర్ణమి సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పౌర్ణమి సందర్భంగా బిసి రాష్ట్ర నాయకులు మరియు ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్ షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మైదుకూరు రోడ్డులోని టూటౌన్ బైపాస్ వద్ద గల శ్రీశ్రీశ్రీ చిన్నమ్మ తల్లి పెద్దమ్మ తల్లి చెట్టు వద్ద అన్నదానం నిర్వహించారు. బెల్లం పాయసం, చిత్రాన్నం, పప్పు, అన్నం, మజ్జిగ పులుసు, దాదాపు 300 మందికి రుచికరమైన భోజనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ తాను పరోపకారం కోసమే అన్నదానాన్ని ఎంచుకొని గత 2 సంవత్సరములుగా కొనసాగిస్తున్నానని, తన వలన ఒక పూట పదిమంది ఆకలి తీరినా ఆనందమే అని వివరించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్‌కు సన్మానం చేసిన ఆర్డిఓ

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్స్ కు సన్మానం చేయడం జరిగిందని జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు తెలిపారు గురువారం స్థానిక ఆడియో స్వభావంలో 14వ జాతీయ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువను ప్రతి ఒక్కరు తెలుసుకొని ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు వృద్ధులు ఇంటి వద్ద నుంచే ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఆయన తెలిపారు ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొని యువత ఇంకా ఎవరినైనా ఓదరుగా నమోదు కాకుంటే వారు వెంటనే నమోదు చేసుకోవాలని తెలిపారు కొత్తగా ఓటర్ నమోదు అయిన వారికి ఓటర్ కార్డు ఇస్తామన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లు దేవదానం పొన్నారి దస్తగిరి వాసుదేవ రెడ్డి ఆర్డీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




ఓటర్స్ డే సందర్భంగా ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్డీవో

# శ్రీ గీతాశ్రమం ఈఓ కార్యాలయం వద్ద శారదా కాలేజీ విద్యార్థుని, విద్యార్థుల నిరసన



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** స్థానిక కళాశాల విద్యార్థులకు ఇబ్బంది కలిగేలా వ్యవహరించడం సరికాదంటూ గీతాశ్రమం ఈఓ కార్యాలయం వద్ద గురువారం శారదా కాలేజీ విద్యార్థుల నిరసన చేశారు . ఈ సందర్భంగా శారదా జూనియర్ కాలేజి కరస్పాండెంట్ సురేష్ బాబు రెడ్డి మాట్లాడుతూ తాను శారదా జూనియర్ కాలేజిని స్థానిక శ్రీ కృష్ణ గీతాశ్రమం ఆవరణంలో నడుపుతు న్నామని తెలిపారు. కళాశాల వెనుక వైపు గ్రౌండ్ వుందని, అది ఓరియంటల్ హైస్కూల్ విద్యార్థులకు సంబంధించిన గ్రౌండ్ అని, తమ కళాశాలకు ఆ గ్రౌండ్ కు సంబంధం లేదని ఈఓ తెలపడంతో తమ విద్యార్థులు ఆ గ్రౌండ్ లోకి వెళ్లడం లేదని వివరించారు.కానీ అందులో వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్.సి. సి విద్యార్థులు మార్చ్ పాస్ట్ చేస్తూ సౌండ్ పొల్యూషన్ చేస్తున్నారని, సాధారణంగా సాయంత్రం 4 తర్వాత చేసే వారని, గత2రోజులనుండిఉదయమే చేస్తు న్నారని తెలిపారు. తమ కళాశాల విద్యా ర్థులకు పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఇబ్బందిగా వుందన్నారు. ఈ పరిస్థితి గురించి ఈఓ శంకరబాలాజీ కి తెలిపితే చర్యలు తీసుకుంటామని చెబుతారే కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. గతంలో పోలీసులను ఆశ్రయిస్తే కొద్ది రోజుల పాటు ఆపారని, మళ్లీ షరా మామూలే అన్నారు.తాను లాభాపేక్ష లేకుండా పేద విద్యార్థుల కోసంకళాశాలనడుపు తు న్నానని, ఇకనైనా ఇటు వంటి చర్యలు పునరా వృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

# భవన నిర్మాణ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## – కరపత్రాలను విడుదల చేసిన సిఐటియు నాయకులు



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని సుందరయ్య కాలనీ, తిరుపతి కాలనీలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రమేశ్, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు సఫా, పిరయ్య లు మాట్లాడుతూ 2018 నుంచి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న టువంటి. క్లెయిమ్స్ వెంటనే విడుదల చేయాల న్నారు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడినప్పటినుంచి భవన నిర్మాణ కార్మికుల ను చిన్న చూపు చూడడమే కాకుండా, సంక్షేమ బోర్డు నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు. జీవో నెంబర్ 17 ద్వారా కొట్లాది రూపాయలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు వాడుకోవడం జరిగిందని, మరో పక్కకరోనావచ్చి భవన నిర్మాణ రంగంకుదెలుఅయిపోయి కార్మి కుల కుటుంబాలు గడవక పనులు లేక ఇంటి అద్దె కట్టలేక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. మరోపక్క ఇసుక లేక సిమెంట్ స్టీల్ గృహ నిర్మాణ రా మెటీరియల్ ధరలు ఆకాశాన్నంటాయి అన్నారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 1996 చట్టాన్ని గౌరవించి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సంక్షేమ బోర్డు నిధులను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వాడాలన్నారు. కడప జిల్లా ..పొద్దుటూరులో జరిగే భవన నిర్మాణ జిల్లా 5వ మహాసభలు జయప్రదం చేయాలని , అలాగే కార్మి కులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో ఏఐ టీయూసీ మండల సహాయ కార్యదర్శికేశవ, వెంక టేశ్వర్లు,బెల్లంబాషా, రమణ య్య, నారాయణ,, కల్పనా తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో జరిగే యూత్ పార్లమెంటు దినోత్సవ సందర్భంగా సేవ పురస్కారానికి ఎంపికైన భూమిరెడ్డి రవికళ్యాణ్

## శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ జాన్ సెక్రెటరీ-జనసేవ సొసైటీ, ధర్మ హ్యూమన్ రైట్స్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛంద సేవలకు పురస్కారం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా విజయవాడలో జరగబోయే జనసేవ సొసైటీ ధర్మ హ్యూమన్ రైట్స్ వారి ఆధ్వర్యంలో జరిగే యూత్ పార్ల మెంటు దినోత్సవాన్ని జరుగుతున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛంద సేవా సంస్థలను గుర్తించి వారిని సత్కరిస్తూ గౌరవ పురస్కారాలను అందిం చేందుకు నిశ్చయించినారు. ఇందు లో భాగంగా పురస్కారానికి కడప జిల్లా మైదుకూరు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన భూమిరెడ్డి మనోహర్, మార్తమ్మ కుమారుడు భూమిరెడ్డి రవి కళ్యాణ్ గారికి అవకాశం లభించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర చారిట బుల్ ట్రస్ట్ జాన్ సెక్రటరీ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ ఇప్పటికీ 20 మందికి రక్తదానం చేయడం జరిగిందని, అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాల ద్వారా నా సేవలను గుర్తించి జాతీయ సేవా సంఘం నుంచి నన్ను ఎంపిక చేసినందుకు చాలా ఆనందంగా ఉందని అలాగే సమాజ సేవలో అనేక కార్యక్రమాల ద్వారా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. శ్రీ వెంకటేశ్వర చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ ఏపీ వెంకట శివ ప్రోత్సాహం అందించి అభినందనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా జాతీయ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ,మరియు జాతీయ కార్యదర్శి బిజెపి సత్య కుమార్ ,వి వి లక్ష్మి నారాయణ, జే.బీ. ఎన్.పీ పార్టీ ప్రెసిడెంట్ ఎక్స్ సిబిఐ జాయింట్ డైరెక్టర్ విచ్చేయుచున్నారని జనసేన మరియు ధర్మ హ్యూమన్ రైట్స్ వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు ఎన్ ఆదిశేషు గారి చేతుల మీద కరపత్రాలను విడుదల చేయడం జరిగిందని తెలపడం జరిగింది.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## – మదనపల్లె ఆర్టీఓ శివలింగయ్య సూచన – ఘనంగా శ్రీమదనపల్లి జూనియర్ కళాశాల ఫేర్వెల్ డే వేడుకలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మదన పల్లె రోడ్డు రవాణా శాఖ అధికారి శివలింగయ్య సూచించారు.గురువారం పట్టణంలోని శేషసాయి కళ్యాణ మండపం నందు శ్రీ మదనపల్లి జూని యర్ కళాశాల ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ఆర్టీఓ శివలింగయ్య తోపాటు గౌతమ్ హైస్కూల్ కరస్పాండెంట్ లక్ష్మీనా రాయణ,వి.ఎస్.ఆర్ గ్రాండ్స్ అధినేత డాక్టర్ సుధాకర్ రెడ్డి,ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ శంఖారపు స్వాతి,బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్య క్షులు బండి ఆనంద్,టూటౌన్ రైటర్ రామ్మూర్తి, గుడ్ విల్ కంప్యూటర్స్ నిర్వాహకులు అజయ్ కుమార్,అక్షర కోచింగ్ సెంటర్ నిర్వాహకులు హరి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆర్టీవో శివలింగయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్మీడియట్ ఎంతో కీలకమని,తమకు అభిరుచి మేరకు గ్రూపులను విద్యార్థులు ఎంచుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాల న్నారు. అదేవిధంగా కళాశాలకు ద్విచక్ర వాహనాల్లో వచ్చేటప్పుడు సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదన్నారు. వేగంగా వాహనాలు నడపడం,చెడు వ్యసనాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనంచేసుకోవద్దనిహితవు పలికారు. అనంతరంఇతర అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు కళాశాలకు హాజరై అధ్యాపకులు చెప్పే పాఠాలను చక్కగా అవగాహన చేసుకుని అటు కళాశాలకు, ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాల న్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు క్రమశిక్షణ,నైతిక విలువలు,దేశభక్తి భావజాలను నేర్పుతున్న శ్రీమదనపల్లి జూనియర్ కళాశాల యాజమాన్యాన్ని వారు అభినందించారు. చివరగా కరస్పాండెంట్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలోఅనుభవంకలిగిన అధ్యాపకులతో విద్యా బోధన చేస్తున్నామని, తద్వారా పట్టణంలో ప్రతి ఏడాది మెరుగైన ఫలితా లను సాధిస్తు న్నామ




న్నారు.ఉత్తమఫలితాలతోపాటు కళాశాల అభి వృద్ధికిసహకరిస్తున్నవిద్యార్థులు వారి తల్లిదండ్రు లకు,ఇందుకు కృషి చేస్తున్న అధ్యాపక బృందానికి పేరుపేరునాకృతజ్ఞతలుతెలుపుకుంటు న్నామ న్నారు.ఇందులోభాగంగాఇంటర్ ఫస్టియర్ పరీక్షల్లో ఉత్తమమార్కులుసాధించిన విద్యార్థులకు జ్ఞాపికల నుఅందజేశారు.అదేవిధంగావిద్యార్థిని, విద్యార్థుల చే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్ర మాలు ఆద్యంతంఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో కళాశా లప్రిన్సిపాల్ మల్లికార్జున్ రెడ్డి,డైరెక్టర్ నాగిరెడ్డి అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ సాధనే అంతిమ లక్ష్యం

– వీఆర్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు – భారీ ర్యాలీ గోడ పత్రికలు,కరపత్రాలు విడుదల




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాల్మీకి బోయలను అన్యాయం చేసిన రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా ఎస్టీ రిజర్వేషన్ సాధనకై మదనపల్లె ఫిబ్రవరి 5వ తేదిన భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు పేర్కొన్నారు.గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోడ పత్రికలు,కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా 2024 పిబ్రవరి నెల 5వ తేది 10 గంటలకు స్థానిక అంబేద్కర్ సర్కిల్,ఆర్టీసి బస్టాండ్ నుండి భారీ ర్యాలీ ప్రారంభమై అంబేద్కర్,మహాత్మా గాంధీ విగ్రహలకు మరియు మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డిఓకు విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరుగుతుందని వెళ్ళడించారు.రానున్న ఎన్నికలలోపు వాల్మీకి బోయలను గిరిజనులుగా గుర్తించాలని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వైఎస్ఆర్సిపి, తెలుగుదేశం,బీజేపీ పార్టీలను డిమాండ్ చేశారు. 2019 ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనలో కర్నూల్ బహిరంగసభకు వచ్చిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి వాల్మీకి బోయలను గిరిజనులుగా గుర్తిస్తామని హామీలు ఇచ్చి నేటి వరకు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. 1956లో నాటి రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో వాల్మీకి బోయలను రెండు వర్గాలుగా విభజన చేసి నేటికీ కొనసాగిస్తున్నారు.పలువురు నాయకులు మాట్లాడుతూ 2017 డిసెంబరు 12న నాటి సీఎం చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందని,ఆ తీర్మానం వెనుక్కు వచ్చిన టిడిపి ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో 2019 ఎన్నికలలో ఘోరంగా ఓటమి చెందిందన్నారు.2022-23లోరాష్ట్రంలో వాల్మీకి/బోయల హక్కులపై నిర్వహించిన అధ్యయన కమిటీ నివేదికలపై 2023లోనే అసెంబ్లీ తీర్మానం చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డి కేంద్రానికి సిఫారుసు చేస్తు,ఎన్నికలలోపు ఖచ్చితంగా అమలు చేస్తామని మాట ఇచ్చి నేటికి ఆ మాట అమలు చేయలేదన్నారు.ఇప్పటికైన కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి వాల్మీకి బోయలను గిరిజనులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఎస్ఎస్ నాయకులు బొగ్గిటి కృష్ణమూర్తి, గౌరమ్మ,యం.కృష్ణమూర్తి,కొత్త ఉడుము శంకర,శ్రీరాములు,పొదల రాజేష్,లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు మనకు జన్మ హక్కు జాతీయ ఓటరు దినోత్సవంలో ఆర్డీవో రామకృష్ణారెడ్డి

**రాజంపేట,ప్రతినిధి మేజర్‌న్యూస్ :** సమాజంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు జన్మ హక్కు అని కావున 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు ను కలిగి ఉండాలని రాజంపేట రెవెన్యూ డివిజనల్ అధికారి రామకృష్ణారెడ్డి డి.ఎస్.పి చైతన్యాలు తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం రాజంపేట ఆర్డిఓ కార్యాలయం నుంచి రైల్వే స్టేషన్ రోడ్డు మీదుగా పాత బస్టాండ్ వరకు ఓటరు చైతన్య ర్యాలీని నిర్వహించి ప్రజలకు ఓటు హక్కు దాని ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యవంతులు చేశారు. చివరగా పాత బస్టాండు లో కూడా మానవహారంగా ఏర్పడి ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని ముఖ్యంగా యువత ఓటు నమోదుకు కీలక పాత్ర వహించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో డిఎస్పీలు మాట్లాడుతూ ఓటు భవితకు చోటు అని ఇది ప్రతి ఒక్కరికి రాజ్యాంగం కల్పించిన చట్టపరమైన హక్కు అని తెలిపారు ప్రజాస్వామ్యానికి ఓటే ఒక ఊపిరి అని తెలిపారు ఈ ఓటు అనే ఆయుధంతో మనం భవిష్యత్తు కు పునాదులు వేసుకోవచ్చునని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఓటు హక్కు విలువపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని తెలిపారు ఎటువంటి పరిస్థితుల్లో కూడా ఓటును నోటుకు అమ్ముకో రాదని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎన్నికల అధికారులు సర్వేయర్ వెంకటసుబ్బయ్య ఆర్డీవో సిని కిరణ్ లతోపాటు పలు మండలాలకు చెందిన రెవెన్యూ సిబ్బంది గ్రామ సేవకులు విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

# అయోధ్యలోని శ్రీరామ మందిరం నభూతో నభవిష్యత్తు

– చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని బాల రాముడికి ప్రార్థనలు – టీడీపీ నేత డీకే అమరనాథ్ వెల్లడి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అయోధ్యలోని శ్రీరామ మందిరం నభూతో నభవిష్యత్తు అన్న రీతిలో ఉందని టీడీపీ నేత,హిందూ ట్రేడింగ్ కంపెనీ నిర్వాహకులు డీకే అమరనాథ్ కితాబునిచ్చారు.ఈనేపథ్యంలో గురువారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి అయోధ్యలోని బాలరాముడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాగా అక్కడి నాయకులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికి బాలరాముడి దర్శనం చేయించి,తీర్థ ప్రసాదాలను అంద జేశారు. ఈ సందర్భంగా అమరనాథ్ మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించి, చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలనేఉద్దేశ్యంతో కుటుంబంతో కలసి అయోధ్యకు చేరుకుని ప్రత్యేక



పూజలు నిర్వహించినట్లు చెప్పారు.ఈక్రమంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి, ముఖ్య మంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టాలని బాల రాముడిని వేడుకున్నట్లు తెలిపారు.2024 ఎన్నికల్లో తప్పనిసరిగా విజయం సాధించి అధికారంలోకి వస్తామంటూ అమరనాథ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం,అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్నారు.తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.ఇకపోతే శ్రీరాముడి ఆశీస్సులతో మదనపల్లి నియోజకవర్గ టికెట్ తనకి కేటాయించి విజయం సాధిస్తే డ్వాక్రా మహిళలకు,రైతు మిత్ర సంఘాలకు ఆర్థిక పరిపుష్టి,ట్రాక్టర్లను అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు.అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పంచలోహ శ్రీసీతారామలక్ష్మణ, ఆంజనేయుడి విగ్రహాలను అందజేసి శ్రీరాముని గొప్పతనాన్ని విస్తరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అమరనాథ్ కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ పిల్లలకు శ్రీజ చీర్స్ ఫ్లేవర్డ్ బాదాం ఉచిత పాలు పంపిణీ

**పులివెందుల మేజర్ న్యూస్ :** నేషనల్ బిల్డింగ్స్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ వారి ఆర్థిక సహకారం తో నేషనల్ డైరీ డెవలప్ మెంట్ బోర్డు మరియు శ్రీజ మిల్క్ డైరీ వారి అధ్యర్యం లో కడప జిల్లా డిఈఓ రాఘవ రెడ్డి ప్రోత్సాహంతో ప్రాథమిక పాఠ శాల విధార్థు లకు మనజిల్లాలోని 11 పాఠశాల లకు పంపిణీ చేయడం జరిగింది. వాటిలో భాగంగా పులివెందుల తాలూకాలోని పులివెందుల పట్టణం లోని అహోబిలా పురం, గవర్నమెంట్ సత్రం, పాల్ రెడ్డి మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలు మరియు పెద్ద రంగా పురం ప్రాథమికొన్నత పాఠ శాల లలు పంపిణీ చేయడం జరిగింది.. అహోబిలాపురం ప్రాథమిక పాఠ శాల గవర్నమెంట్ సత్రం విద్యార్థులకు పులివెందుల మున్సిపల్ చైర్మన్ శ్రీ వి.వరప్రసాద్, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కిషోర్, ఎం ఈ ఓ 2 రామానాయుడు,కాంప్లెక్స్ హెచ్చెమ్ శ్రీనివాసరెడ్డి లు ఉచిత పాలు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడు తూ పాలు పంపిణీ చేసిన , శ్రీ జ డైరీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.. పిల్లలు చదువు తో పాటు ఆరోగ్యం శారీ రకంగాఅభివృద్ధిముఖ్యంఅని ఆశించే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఆశయాలకు అనుగు ణంగా వీరు తమ వంతుగా ఈ కార్యక్రమం ని అమలు చేయండం సేవా గుణానికి తా ర్కణం అన్నారు. ఈ కార్యక్రమం 3 నెలల పాటు కొన సాగుతుంది. సక్సెస్ ఐన యెడల ఒక సంవత్సరము కంటిన్యూ అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లోకోఆప్షన్ మెంబెర్‌చంద్రమౌళి,నాయకులు దేని యల్‌బాబు, పాటశా ఉపాధ్యాయులువెంకట్ నాథ్ రెడ్డి,శ్రీ నివాస రెడ్డి,ఉష,సౌజన్య,శశికళ, ప్రమీల, శ్యామల, ఎంఆర్ సి సిబ్బంది రాంమోహన్, సావిత్రి పాల్గొన్నారు.



## 11వ పిఆర్సి అరియర్స్ వెంటనే చెల్లించాలి



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** 11వ పిఆర్సి అరియర్స్ వెంటనే చెల్లించాలని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు విశ్వనాథయ్య పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదకొండవ పిఆర్సిలో జనవరి 2022 నుంచి తగ్గించిన అడిషనల్ క్యాంటీన్ ను తిరిగి యధావిధిగా అంతకు ముందు ఇస్తున్నట్లుగా 70 సంవత్సరాలు పైబడిన వారికి 10 శాతం 70 సంవత్సరాలు నిండిన వారికి 15% తిరిగి పునరుద్ధరిం చవలసిందిగా కోరారు.అలాగే పెండింగ్లో ఉన్న డిఆర్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.హెల్త్ కార్డు ద్వారా అన్ని వ్యాధులకు అన్ని గుర్తింపు పొందిన హాస్పిటల్ లో వైద్యం అందించాలన్నారు.మెడికల్ రియంబర్స్మెంట్ రెండు లక్షల నుండి 5 లక్షల వరకు పెంచాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పెన్షనర్లకు సంబంధించిన అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలన్నారు.అనంతరం లక్కిరెడ్డిపల్లి సిఐకి వినతిపత్రం సమర్పించారు.కార్యక్రమంలోఉపాధ్యక్షులురిటైర్డ్ఎంఈఓ సెల్వ రాజు, వెంకటరమణ ,కార్యదర్శిరామకృష్ణయ్య,కోశాధికారిరామచంద్రయ్య, సిద్దయ్య పాల్గొన్నారు.

# భాకరాపేట చెక్ పోస్టు వద్ద రూ.70 లక్షలు పట్టివేత

**సిద్దవటం మేజర్ న్యూస్ :** సిద్దవటం మండలంలోని భాకరాపేట చెక్ పోస్టు వద్ద వాహనాల తనిఖీలో ఎలాంటి ఆధారాలు లేని 70 లక్షలు పట్టుకుని సీజ్ చేసినట్లు సిద్దవటం ఎస్సై



పెద్ద ఓబన్న తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ గురువారం తాడిపత్రికి చెందిన వెంకట నారాయణ రెడ్డి తిరుపతిలో ఉన్న స్థలాన్ని అమ్మి రూ.70 లక్షలు నగదును తన వాహనంలో తీసుకుని వెళ్తున్నాడన్నారు. నగదుకు సంబందించిన ఎలాంటి ఆధారాలు చూపక పోవడంతో రూ.70 లక్షల నగదును ఇన్కమ్ టాక్స్ అధికారులకు అప్పగించనునట్లు ఎస్సై తెలిపారు.

## ఆత్మహత్య చేసుకున్నరైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**దువ్వూరు, మేజర్ న్యూస్:** దువ్వూరు మండలం కాన గూడూరు గ్రామానికి చెందిన రైతు తోట సుధాకర్ పంటలు సరిగా రాక అప్పులు ఎక్కువై ఈనెల 23వ తేదీ ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. రైతు కుటుంబాన్ని గురువారం రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ. ప్రజాసంఘాల నాయకులు గంజికుంట నాగరాజు,చాగంరెడ్డి వీరనారాయణరెడ్డి లతో కలిసి కానగూడూరులో రైతు కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి రైతు వివరాలను సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా రైతుకు ఇద్దరు చదువుకుంటున్న పిల్లలు కుటుంబ పోషణకోసం నిమిత్తం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకునేవాడు. ఈ సంవత్సరం పకృతి కరుణించకపోవడంతో రైతులు బాగా దెబ్బ తినడం జరిగింది. బాధలకు సమాజంలో అప్పుల వారి తాకిడికి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నట్టు గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు మేము గ్రామంలో కలిసిన వారు తెలియజేయడం జరిగింది. కావున ప్రభుత్వం విచారణ చేసి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని రైతు సేవా సమితి ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందని తెలిపారు.



మాట్లాడుతున్న రైతు నాయకులు రమణ

## బొజ్జవారిపల్లెలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్** : స్థానిక మైదుకూరు రోడ్డు లోని రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వైవి యూనివర్సిటీ ఆదేశాల మేరకు ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరాన్ని గురువారం బొజ్జవారిపల్లె గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ రమణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని కొనియాడారు. అలాగే ప్రిన్సిపల్ టి.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంపు గ్రామంలో ఏడు రోజులపాటు వివిధ సేవా కార్యక్రమాలతో గ్రామాభివృద్ధికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ వారి సేవలు అందిస్తారని, మొదటి రోజు సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహిస్తారని తెలియజేశారు. స్థానిక స్కూల్ హెడ్మాస్టర్ దశరథ రామిరెడ్డి ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ కు సేవా దృక్పథాన్ని దాని ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సెక్రెటరీ రామాంజనమ్మ, స్కూల్ టీచర్ భద్రయ్య, కళాశాల ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి అధ్యాపకులు అధ్యాపకేతర బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీ..

– గుర్తుతెలియని మహిళ పరిస్థితి విషమం...



**మదనపల్లిక్రైమ్ మేజర్‌న్యూస్** : మదనపల్లి ఆర్టీసీ బస్టాండ్ వద్ద గురువారం ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ గుర్తు తెలియని వృద్ధ మహిళ తీవ్రంగా గాయపడింది. పోలీసుల కథనం మేరకు వివరాలు .. మదనపల్లి ఆర్టీసీ డిపోకు చెందిన ఓ బస్సు బస్టాండ్ మలుపు వద్ద రోడ్డు పక్కన నిలబడి ఉండగా బస్సు మహిళను ఢీకొనడంతో కాళ్ళు చేతులు విరిగి తీవ్రంగా గాయపడింది. డ్రైవర్, కండక్టర్లు వెంటనే ఆమెను 108లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అత్యవసర విభాగం డాక్టర్లతో వైద్య పరీక్షలు నిర్వహించగా చికిత్స పొందుతోంది... టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండలంలోని కొండపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆర్‌బికెను,వైఎస్అర్ పాల భవనాలను గురువారం కమలాపురం శాసనసభ్యులు పి. రవీంద్రనాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను స్థానిక నాయకులు శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. ఇందులో భాగంగా మారుమూల ప్రాంతాలైనప్పటికీ చక్కటి గ్రామ సచివాలయం,రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్,ఇంటింటి కుళాయి వంటి సౌకర్యాలు కల్పించారన్నారు. మళ్లీ ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని అయన ప్రజలను కోరారు. అలాగే స్థానిక వైసీపీ నాయకుడిని పరామర్శించారు. ఈ కార్యక్రమాలల్లో మండల వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బీసీల పట్ల చిత్తశుద్ధి కలిగిన పార్టీ తెలుగుదేశం : భూపేష్ రెడ్డి



**ముద్దనూరు మేజర్‌న్యూస్ :** మండల కేంద్రం అయినా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జయహో బీసీ సభ వేర్పాటు చేయడం జరిగిందని భూపేష్ సుబ్బరామిరెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పుట్టుకనే బడుగు బలహీన వర్గాలనుంచి పుట్టిందని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బీసీలకు తగిన ప్రాముఖ్యత కల్పిస్తూ బీసీలకు అందాల్సిన సంక్షేమ పథకాలను అందిస్తూ బీసీల పట్ల చిత్తశుద్ధి కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు గ్యారెంటీ లో భాగంగా దేశంలోనే మొదటిసారిగా బీసీలకు రక్షణ చట్టం తెచ్చే వారికి అన్ని విధాల అండగా నిలవాలని నిశ్చయించు కుంది. తెలుగుదేశం పార్టీ ఇప్పుడు ఉన్న ఈ జగన్ ప్రభుత్వం బీసీలకు ఏ ఒక్క మేలు చేయకపోగా బీసీలను పట్టించుకున్నా పాపాన పోలేదు. ఈ జగన్ ప్రభు త్వాన్ని దించాలని కోరారు. బీసీలు అంతా ఏకమై మరల చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఆసన్నమైందని రాష్ట్రంలో బీసీలు బాగుండాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలనిఆయన కొనియాడారు, ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు చింతా శివరామి రెడ్డి , వేల్పుచర్ల బాబు,కుడుమలశశిధర్ రెడ్డి, మండలపరిధిలోని తెలుగుదేశంపార్టీ బీసీ నాయ కులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# రక్తదానం నిర్వహించడంతో తనకు ఈ జన్మదినం ప్రత్యేకం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రక్తదానం నిర్వహించడంతో తనకు ఈ జన్మదినం ప్రత్యేకమని ప్రొద్దుటూరు తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని ఆయన నివాసం వద్ద ఆయన జన్మదినం సందర్భంగా ఉదయం నుండే పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, సైనికులు, నందమూరి అభిమానులు, కుటుంబ సభ్యుల నడుమ సంబరాలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను గజమాలతో సత్కరించడంతో పాటూ పలువురు కేక్ తీసికొని వచ్చి కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు భోజన వసతి కల్పించారు. అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గంతో పాటు జిల్లా లోని పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, సైనికులు, నందమూరి అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ జన్మదినం తనకు తన గత జన్మదినాలతో పోలిస్తే ప్రత్యేకమని, పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం సంతోషక పమని వివరించారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రానున్నది తెలుగుదేశం పార్టీ జనసేన ప్రభుత్వమేనని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవలకు ముస్తాబవుతున్న సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల... విద్యార్థులు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండల స్థానిక సెయింట్ ఆం టోనీ ఇంగ్లీష్ మీడియంఉన్నతపాఠశాలలోగణతంత్ర దినోత్సవాలకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, పిరమిడ్స్ మాస్ డ్రిల్ , వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తున్నారనిపాఠశాలకరస్పాండెంట్ చిత్త, రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

## సమస్యలపై డిఇవో వై.రాఘవరెడ్డికి వినతిపత్రం : ఎస్టీయు నాయకులు



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలో పాఠశాలలకు మరియు ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ఎస్టీయు నాయకులు డిఇవో వై.రాఘవరెడ్డికి వినతి పత్రం సమర్పించారు.గురువారం కలసపాడుకు విచ్చేసిన డిఇవోను కలిసిన ఎస్టీయు నాయకులు పాఠశాలల కరెంటు బిల్లులు ప్రభుత్వమే చెల్లించు లాగున చర్యలు తీసుకోవాలని, ఏకోపాధ్యాయ పాఠశాలల ఉపాధ్యాయులు శెలవు పెట్టుకోవడంలో చాలా ఇబ్బందులు పడుచున్న దృష్ట్యా,ఆయా పాఠశాలలకు ప్రత్యామ్నాయంగా వాలంటీర్లు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని, నాడు నేడు ఫేజ్-1 ద్వారా పాఠశాలలకు పలురకాల మౌళిక వసతులు సమకూరినప్పటికీ,విలీనప్రక్రియ కారణంగా పిల్లలు లేక డెస్కులు, గ్రీన్ చాక్ బోర్డులు వంటివి నిరుప యోగంగా ఉన్నందున అవసరమైన పాఠశాలలకు వాటిని బదలాయించులాగున చర్యలు తీసుకొనవలయుననియూ, నీటిశుద్ధి యంత్రాలు పాఠశాలల యందు పని చేయక నిరుపయోగంగా ఉన్నందున వాటిని రిపేరు చేయించి, వినియోగంలోనికి తీసుకు వచ్చేలా చర్యలు చేపట్టవలయుననియూ, పాఠ శాలలకు సరఫరా చేయబడుచున్న మధ్యాహ్నభోజన పథకం బియ్యం సరియైన సాణ్యత లేని కారణంగా అన్నము గడ్డలు కట్టి, పిల్లలు సరిగా తినలేకు న్నందున నాణ్యత గల సరియైన బియ్యం సరఫరా చేయవలయుననియూ, వంట ఏజన్సీలకు గౌరవవేతనంతోపాటు, వంట ఛార్జిలు కూడా పెంచవల యుననియూ,కలసపాడు మండలవిద్యాశాఖాధికారి కార్యాలయంలో అటెండర్ గా పనిచేయుచున్న వ్యక్తి చనిపోయిన కారణంగా,రెండు సంవత్సర ములనుండి కార్యాలయ పనులకుచాలా ఇబ్బందికరంగా మారిన దృష్ట్యా ఆఫీసునకు ఒక అటెండరును తాత్కాలిక ప్రాతిపదికన నియమించవలయునని కోరగా సాను కూలంగా స్పందించిన డిఇవో వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపడతామ న్నారు. డిఇవోను కలిసినవారిలో రాష్ట్ర కౌన్సిలర్ పి.రమణారెడ్డి,జిల్లా అసోసియేట్‌అధ్యక్షుడుఎం.శేఖర్ బాబు, మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సి.వెంకటరెడ్డి, బి.ఎన్.వి.ప్రసాద్,జిల్లాకౌన్సిలర్లు కె.శ్రీనివాసులు, కె.వి.భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో బ్లేడుతో భార్యపై భర్త దాడి



**నిమ్మనపల్లె మేజర్ న్యూస్:** మద్యంమత్తులో కట్టుకున్న భార్యపైనే భర్త బ్లేడుతో గొంతుపై దాడి చేసి గాయపరిచినసంఘటన గురువారం నిమ్మ నపల్లి మండలంలో వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని వెంగంవారిపల్లి పంచాయతీ చిన్నల్లవారి పల్లెకు చెందిన ఉమామహేశ్వర్ రెడ్డి భార్య అమృత (32) ఆవులు వద్ద పాలు పిండుతుండగా వెళ్లి మద్యం మధ్యలో లేడుతో గొంతు పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. కుటుంబీకుల గమనించి బాధ్యతరాలని చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలలో క్రికెట్ విజేత వేముల టీమ్



**వేముల మేజర్ న్యూస్**:పులివెందుల నియోజవర్గ ఆడుదాం ఆంధ్ర మెన్స్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా వేముల మండలం టీమ్ ఘన విజయం సాధించింది.వివరాల్లో కి వెళితే గురువారం ఉదయం పులివెందుల లోని స్థానిక జేఎన్టీయూ కళాశాల నందు నియోజక వర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రికెట్ టోర్నమెంట్ లో భాగం గా వేముల మండలం లింగాల మండలం ఫైనల్ మ్యాచ్ లో తలపడగా మొదటగా వేముల మండల టీమ్ 85 పరుగులు సాధించగా లింగాల మండల టీమ్ 79 పరుగులు సాధించి 6 పరుగులతో లింగాల టీమ్ ఓటమి పాలు అయింది.దీంతో ఆడుదాం ఆంధ్ర నియోజక వర్గం మెన్స్ క్రికెట్ టీమ్ విజేత గా వేముల మండలం నిలిచింది.విజేతకు ఈ నెల 29 వ తేదీన 35 వేలు నగదు బహుమతి నీ రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది.అలాగే నియోజ వర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర ఉమెన్స్ కబడ్డీ విభాగం లోనూ వేముల మండలం టీమ్ పులివెందుల టీమ్ తో తల పడి ఘన విజయం సాధించింది.వీరికి కూడా 35 వేలు నగదు బహుమతి నీ రాష్ట్ర ప్రభుత్వం 29 వ తేదీ న అందించ నుంది. ఈ విభాగం లో విజేతలు గా నిలిచిన వారికి వేముల మండల కన్వీనర్ నాగేళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,జిల్లా గ్రంథాలయ ఛైర్పర్సన్ లింగాల ఉషారాణి రామ లింగారెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ ,వేముల ఎంపిడిఓ ఏ విజయ రాఘవ రెడ్డి అభినందనలు తెలిపారు.వారు మాట్లాడుతూ జిల్లా స్థాయి లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో గెలిచి వేముల మండలం కి మంచి పేరు తీసుక రావాలని వారు కోరారు. అనంతరం వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ వారికి అంత క ముందే మండల స్థాయి లోనే నియోజక వర్గ స్థాయి లో విజేత గ నిలిస్తే10వేలునగదుబహుమతి ఇస్తా అని ప్రకట ించరు,అందులో భాగంగా నే వారికి 10 వేలు రూపాయలు అందిస్తాను అని వారు తెలిపారు. అలాగే మండల స్థాయి లో టీమ్ లను బాగా ప్రోత్సహించిన ఎంపీడీవో విజయరాఘవ రెడ్డినీ నాయకులుమండల ప్రజలు అభినందించారు.



# అమరావతి పై కనికరం లేని ముఖ్యమంత్రి

## టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్



**చెన్నూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రం కోసం,రాజధాని కోసం 33వేల ఎకరాలు తృణప్రాయంగా రైతులు త్యాగం చేస్తే ముఖ్యమంత్రి మోసం చేశారని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు.గురువారం మన్నూర్ అక్బర్ విలేకరులతో మాట్లాడుతూ అన్నదాతల అమరావతి ఉద్యమం 1500 రోజులుగా నిర్విరామంగా కొనసాగుతున్న ప్రభుత్వం పటించుకోలేదన్నారు. రాజధాని రైతులు,మహిళలు,రైతు కూలీలు, దళిత,బహుజన పేద బిడ్డలు ఏకమై మొక్కవోని దీక్షతో పోరాటం చేస్తుంటే సహకరించి న్యాయం చేయాల్సిన ప్రభు త్వం పోలీసుల నిర్బంధాలు,లాఠీతో కొట్టడంతో దేహాలపై మోదుతున్న గయాలు,మహిళల అని సైతం చూడకుండా కొట్టడం చేశార న్నారు. ఉద్యమాన్ని ఎప్పటికప్పుడు భగ్నం చేయాలని చేయని ప్రయత్నం లేదన్నారు.ఇప్పటి వరకు 2600 మంది రైతులపై 600కు పైగా అక్రమ కేసులు మోపారన్నారు.నాలుగేళ్లు గా చాలా మంది రైతులు గుండెలు పగిలి చనిపోయారనితెలిపారు.అయినారైతులువెనక్కితగ్గకుండా పోరాటం చేస్తున్నార న్నారు.న్యాయస్థానం టు దేవస్థానం పాదయాత్రలో ఉద్యమ స్వారూపాన్ని పూర్తిగా మార్చేసిందన్నారు. అప్పటి వరకు రాజధాని పై అసత్యాలు చెబు తున్నప్రభుత్వంప్రయత్నాలనుపాదయాత్రలో తిప్పికొట్టా రన్నారు.రాయలసీమ లోరైతులపాదయాత్రముగింపు సభల్లో రాయలసీమ వాసులు అధిక సంఖ్యలో రావటంతో స్పందన లభించిందన్నారు. రాష్ట్రం బాగుండాలంటే అమరావతి రాజధానిగా ఏర్పాడాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు రూపన హుస్సేన్,బి. గురు షరీఫ్,బాబయ్య,నజిర్పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలలో జాతీయ స్థాయి సెమినార్



**కురబలకోట,మేజర్న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికిషన్ ఇంజనీరింగ్ విభాగం వారు మూడోరోజులపాటు జాతీయ స్థాయిలో సెమినార్ ను ఏర్పాటు చేశారు.రీసెంట్ ట్రెండ్స్ అండ్ ఛాలెంజస్ ఇన్ వి.ఎల్.ఎస్.ఐ సర్క్యూట్ డివైసెస్ అండ్ ఆర్కిటెక్చర్ పై ఈ వర్క్ షాపును నిర్వహిం చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా డాక్టర్ నూర్ మహమ్మద్ ఎస్.కె,అసో సియేట్ప్రొఫెసర్,ఇండియన్ ఇన్స్టి ట్యూట్ఆఫ్ఇన్ఫర్మేషన్ టెక్నా లజీ, డిజైన్ తయారీ (ఐఐటిడీఎం) కాంచీ పురం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ సెమీకండక్టర్ సెక్టార్ కోసం వి.ఎల్. ఎస్.ఐసర్క్యూట్లు,పరికరాలు ఆర్కిటెక్చర్ల యొక్క ప్రాముఖ్యతను గుర్తించడానికి ఒక ఎక్స్పోజర్ను అందించే లక్ష్యంతో ఈ సెమినార్ ను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు.ఆధునిక యుగంలో తక్కువ పవర్ వి.ఎల్.ఎస్.ఐ సర్క్యూట్ల యొక్క ప్రాముఖ్యతను సర్క్యూట్లలో డైనమిక్ పవర్ మరియు స్టాటిక్ పవర్ డిస్సిపేషన్ల యొక్క కీలక సవాళ్లను ఇందులో వివరించామని ఆయన అన్నారు. ప్రస్తుతం వి.ఎల్.ఎస్.ఐపై అనేక పరిశో ధనలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. మైక్రోచిప్ లేదా ఐసి అని కూడా పిలువబడే ఇంటిగ్రేటెడ్సర్క్యూట్అనేదిట్రాన్సిస్టర్లు, రెసిస్టర్ లుకెపాసి టర్లు వంటి బహుళ ఇంటర్ కనెక్టడ్ ఎలక్ట్రానిక్ భాగాలతో రూపొందించబడిన చిన్న ఎలక్ట్రానిక్ పరికరమని,ఈ భాగాలు సెమీ కండక్టర్ పదార్థం యొక్క చిన్న ముక్కపై చెక్కబడి ఉంటాయ న్నారు. వీటిపైఅవగహన పెంచుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్ తదితరులు పాల్గొన్నారు

# మద్యం మత్తులో భార్య గొంతు కోసిన భర్త..



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మద్యం మత్తులో కట్టుకున్న భార్యను భర్త బ్లేడుతో గొంతు కోసి దాడి చేసిన ఘటన గురువారం ఉదయం నిమ్మనపల్లి మండలంలో వెలుగు చూసింది. ఘటనకు సంబంధించి నిమ్మనపల్లి పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి.. మం డలంలోని వెంగంవారిపల్లి పంచా యతీ చిన్నల్ల వారిపల్లెకు చెందిన ఉమామహేశ్వర్ రెడ్డి తన భార్య అమృత (32) పాడి ఆవు దగ్గర పాలు పిండుతుండగా వెళ్లి బ్లేడుతో గొంతు కోసి దాడి చేశాడు. తీవ్రంగా గాయపడ్డ ఆమెను కుటుంబీకులు వెంటనే మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. పెద్దమ్మ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం డాక్టర్లు తిరుపతికి వెళ్లాలని సూచించడంతో వెంటనే బెంగళూరుకి తరలించారు.. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు..

# బాలశివ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం



**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు లోనిపనిపెంట రోడ్ లో ఉన్నటువంటి శ్రీ బాల శివయోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్,ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ ఓటందినోత్సవం ఎంతోఘనంగా నిర్వహించడం జరిగింది.ఓటు పై అవగాహన సదస్సు మీద విద్యార్థులకు ఎగ్జామ్స్ పెట్టడం జరిగింది గెలుపొందిన విద్యార్థులకు శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏపీ శివ ఆధ్వర్యంలో స్పాన్సర్ గా బహుమతులు అందించడంజరిగింది. ఈసందర్భంగా బాలశివ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్,ఎస్ బి సురేష్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వైస్ ప్రిన్సిపల్ భూమిరెడ్డిరవి కళ్యాణ్, ఏపీ శివ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించడం జరిగిందని విద్యార్థిని విద్యార్థులుఓటు హక్కు పై మంచి అవగాహన పెంచుకోవాలని డబ్బులకు ప్రలోభాలకు లొంగకుండామన ఓటును నిర్భయంగా మనమే వేసుకోవాలనిప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైనమన దేశంలో ఓటు హక్కు ఓ వజ్రా యుధమని,తమ ఓటు హక్కుతో దేశ భవితవ్యాన్ని మార్చగలశక్తి దేశంలోపార్లమెంట్,అసెంబ్లీలకు ప్రజాప్రతినిధులను ఎన్నుకునే ఎంతో విలువైన ఓటరుకు ఓప్రత్యేక స్థానం ఉందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిననాటి నుండి ప్రజాస్వామ్య విలువలను చాటుకుంటూ ప్రపంచ దేశాలకు మన దేశం గీటురాయిగా నిలిచిందన్నారు. 18ఏళ్లు నిండిన ప్రతిఒక్కరు తమ ఓటు హక్కును వినియో గించుకునేలా మనరాజ్యాంగంవీలుకల్పించిం దన్నారు.ఓటునునమోదుచేసుకున్న వారందరూ మనచుట్టూ ప్రాంతంలో ఉన్నవారందరికీ తెలియజేయాలని ఓటు లేనివారికి వారికి అవగాహనకల్పించాలని ఇందులో విద్యార్థులు ముఖ్య పాత్రపోషిం చాలనిఅతి పెద్ద ప్రజాస్వామ్యంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం భారతదేశానికేచెల్లిందన్నారు. అలాగే 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకుని ఎన్నికలసమయంలోవినియోగించుకోవాలని కోరారు.12వ జాతీయ ఓటర్ల దినోత్సవసందర్భంగాభారతపౌరుల మైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతోమన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రభావాన్నినిలబెడతామని, జాతి, కులం, వర్గం, భాష తేడాలేకుండా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితంకాకుండా నిర్భయంగా ఓటు వేస్తామని హాజరైనవిద్యార్థినీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిం చడంజరిగింది. అయితే, భారత ఎన్నికల సంఘంఆవిర్భవించిన రోజైన 1950 జనవరి 25 నుజాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. 2011 నుంచి ఏటా ఒక్కో నినాదంతో జాతీయఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నారు. ప్రజాస్వామ్యంలోప్రతిఐదేళ్లకుఒకసారి ప్రజలే పాలకులనునేరుగా ఎన్నుకుం టారు. ఓటు అనే ఆయుధంఅవసరమైతే తమకు నచ్చని వారిని ప్రజలు గద్దెదించగలరు.ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం మనది ఐదేళ్లకు ఒకసారి పాలకులను ప్రజలేస్వయంగా ఎన్నుకుంటారు. అందుకే దేశంలో ఓటరుకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. తన ఓటుహక్కుతో నచ్చినవారిని అందలం ఎక్కించగలరు. నచ్చకపోతేపదవిలో నుంచిదింపేయ గలరు.ఎంతో విలువైన ఈ ఓటుప్రజాస్వామ్యంలో ఆయుధం వంటింది. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటుఅనే బ్రహ్మాస్త్రంతో శాసించగలిగేహక్కును భారతరాజ్యాంగం మనకు కల్పించింది. ఎంతో విలువైనఓటుహక్కును అందరికీకల్పిం చేందుకు గాను ఏటాఎన్నికలసంఘంవిస్తృతంగా ప్రచారం చేస్తుందని తెలపడం జరిగి ంది. ఈకార్యక్రమంలోకళాశాలఅధ్యాపకులు పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు యునస్,మణి,చరణ్,చంద్రమోహన్, పాల్గొన్నారు.



# బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూం ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు, అర్బన్ మేజర్న్యూస్:** ప్రొద్దుటూరులో బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూంను గురువారం ఉదయం ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. స్థానిక మైదుకూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూమ్ ను శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాదరెడ్డి రిబ్బన్ కట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పొద్దుటూరు పట్టణం వాణిజ్యానికి మారుపేరు అన్నారు. ఇక్కడ ఎన్ని షోరూమ్ లు ప్రారంభించిన ప్ర జలు ఆదరిస్తారన్నారు. ఐరన్ బాక్స్ నుండి ఫ్రిజ్జు, టీవీలు తదితరులు ఎలక్ట్రానిక్ వస్తువులన్నీ ఇక్కడ లభిస్తాయన్నారు. ఈ షోరూమ్ ను ప్రజలందరూ ఉపయోగించుకుని నాణ్యతగల వస్తువులను బ్రాండెడ్ పరికరాలను తీసుకుని వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ శంకర్ రెడ్డి, ఓబులేసు, సయ్యద్, మునీర్,ప్రేమ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం
26 జనవరి 2024

# వీడియో స్క్రీన్ ద్వారా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రయోజనాలు

**– మాచనూరు సుబ్బరాయుడు బిజెపి మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ – కేంద్ర ప్రభుత్వ నిధులతోనే మైదుకూరు అభివృద్ధి**

**మైదుకూరు మేజర్ న్యూస్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే మైదుకూరు నియోజకవర్గం అభివృద్ధి చెందిందని బిజెపి నాయకులు వికసిత భారత్ సంకల్ప యాత్రలో తెలిపారు. మైదుకూరు పట్టణంలోని రాయల కూడలిలో గురువారం ఉదయం మున్సిపల్ కమిషనర్ రంగస్వామి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకమైన వికసిత్ బారత్ సంకల్ప యాత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెపి నాయకులు బీపీ ప్రతాపరెడ్డి మైదుకూరు భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు కడప జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు ఎల్లారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ, వైద్య, గృహ నిర్మాణ శ్రీ శిశు సంక్షేమ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ వాహనం ద్వారా ఏర్పాటుచేసిన వీడియో స్క్రీన్ ద్వారా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రయోజనాలను చూపించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రంగస్వామి మాట్లాడుతూ మైదుకూరు పట్టణంలో రోడ్లు వీధిలైట్లు, సురక్షిత మంచినీటి పథకం, స్వచ్ఛభారత్ ద్వారా చెత్త కుండీల ఏర్పాటు మరియు ప్రతి ఇంటికి చెత్తన సేకరించినందుకు మూడు రకాల తొట్లను అందించడం, మున్సిపాలిటీలో ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం వంటి ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలను కేంద్ర ప్రభుత్వం నిధులతో అందిస్తున్నామని తెలిపారు. కరోనా సమయంలో మైదుకూరు లో ప్రతి నెల 300 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం నిధులతో ప్రజలకు ఉచితంగా అందించామని, ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల ద్వారా మహిళలకు 300 రూపాయల సబ్సిడీ కల్పిస్తుందని, మన మండలంలో జాతీయ రహదారులను కేంద్ర ప్రభుత్వం నిధులతోనే నిర్మిస్తున్నారని రెవిన్యూ అధికారులు తెలిపారు. గృహ నిర్మాణ శాఖ ద్వారా మన మండలంలో ప్రతి



లబ్ధిదారునికి 1,80,000 కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని, రాష్ట్రంలో ఏర్పాటుచేసిన జగనన్న కాలనీలకు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులతోనే కడుతున్నారని గృహ నిర్మాణాధికారులు అన్నారు. వ్యవసాయ అధికారి ప్రసన్న మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా ద్వారా ఆన్లైన్లో అప్లై చేసుకున్న ప్రతి రైతుకు పంటల అభిమాను కేంద్ర ప్రభుత్వం వర్తింప చేస్తుందని ఆర్ బి కేల ద్వారా ఎరువులను సబ్సిడీతో అందిస్తుందని,ప్రధానమంత్రి కిసాన్ యోజన ద్వారా నమోదు చేసుకున్న రైతులకు మూడు విడతలుగా సంవత్సరానికి 6000 అందిస్తుందని నానో యూరియా నానో డీఏపీలను రైతులకు అతి తక్కువ ధరతో టెక్నాలజీ ఉపయోగించి అందిస్తున్నారని అన్నారు. సంక్షేమ శాఖ అధికారులు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందించడంలో, అలాగే బిడ్డ జన్మించినాక ఆడపిల్ల అయితే మొదటి రెండు కన్నులకు 6000 చొప్పున అందిస్తున్నారని అలాగే బాలామృతం వంటి పౌష్టికాహారమైన ఆహారాన్ని పిల్లలకు అందిస్తున్నారని సంక్షేమ శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులతో తల్లులకు పిల్లలకు పౌష్టికాహారమైన ఆహారం అందిస్తూ తల్లి బిడ్డలను సంరక్షించడమే కాక పిల్లలు పెద్ద అయ్యేంతవరకు సంరక్షిస్తున్నారని అన్నారు. మైదుకూరు భాజాపా కన్వీనర్ మాచర్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాల పథకాల ద్వారా ప్రజలకు ఎంత ప్రయోజనాన్ని చేకూరుస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిధులను ఉపయోగించుకొని తమ పేర్లను పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసుకుంటున్నట్లు బుకాయిస్తుం దని అన్నారు. 104 108లు, ఆరోగ్యశ్రీ, వంటి పథకాలు కేంద్ర ప్రభుత్వం నిధులతోనే నడుస్తున్నాయని జగనన్న కాలనీలను పూర్తిగా 1,80,000 కేంద్ర ప్రభుత్వం నిధులతోనే కడుతున్నారని, మైదుకూరులో ఏర్పాటుచేసిన పాలిటెక్నిక్ కాలేజీకి పోయినావుల కోట్ల నిధులు పూర్తిగా కేంద్ర ప్రభుత్వంచె అందుతుందని రైతులకు సబ్సిడీ ఎరువులను క్రిమిసంహారక మందులను కేంద్రం అందిస్తుందని, వాటిని ఆర్బికల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వారే ఇస్తున్నట్లు ప్రజలకు అందిస్తుందని, డ్వాక్రా మహిళలకు లోన్లను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం



నిధులతోనే అందిస్తుందని ఇది ఎక్కడ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తావించకుండా వారే మహిళలకు అందిస్తున్నట్లు కుయుక్తులు పడుతుందని అన్నారు. మైదుకూరు బద్వేల్ రోడ్డులో వీధిదీపాలను పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులతోనే ఏర్పాటు చేశారని, స్థానిక బిజెపి నాయకుల చొరవతో కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేశారని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చొరవతో మైదుకూరు అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందని మైదుకూరుకు చుట్టూ ఉన్న జాతీయ రహదారిని పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులతోనే ఏర్పాటుచేశారని అన్నారు. రాష్ట్రాలకు పూర్తిగా 70% నిధులు కేంద్ర ప్రభుత్వమే అందిస్తుందని దీనిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎక్కడా చెప్పుకోకపోవడం విడ్డూరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న ఇంత మంచి సంక్షేమ పథకాలను అభివృద్ధి పథకాలను ప్రజలు గమనించాలని పబ్బం గడుపుకుంటుంది అన్నారు.సాధికారతపై మహిళలకు భరోసా లో పీఎం ముద్ర యోజన, పీఎం ఆవాస్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, ఆయుష్మాన్ భారత్ అణగారిన వర్గాలకు సామాజిక భద్రతలో భాగంగా జన్ ద న్ యోజన, జీవనజ్యోతి బీమా యోజన, రైతు సంక్షేమానికి భరోసా కార్యక్రమాలు, చారిత్రక ప్రదేశాలను పునరుద్ధరణ, అంకుర భారతం, ప్రగతి పదాన దూసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్ యొక్క ప్రగతి వివరాలను తెలియజేశారు. తదుపరి కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేసిన 2024 క్యాలెండర్ లను విడుదల చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులచే అధికారులు సామూహికంగా ప్రతిజ్ఞ చేపించారు. ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ పథకాలనుసద్వినియోగంచేసుకున్నప్పుడే సుఖవంతమైన జీవితము లభిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన బిజెపి ఇన్చార్జిలు, డ్వాక్రా మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో మహిళలే మహారాణులు

**లక్కిరెడ్డిపల్లిలో జరిగిన నాల్గవ విడత వైఎస్ఆర్ ఆసరా సదస్సులో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి**

**లక్కిరెడ్డిపల్లి మేజర్న్యూస్ :** వైఎస్ఆర్ ఆసరా పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలుకు వరం అని రాయచోటి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లిలో జరిగిన వైఎస్ఆర్ ఆసరా సదస్సులో ముఖ్య అతిథిగా శ్రీకాంత్ రెడ్డిపాల్గొన్నారు.తొలుత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న పాదయాత్రలో అక్క, చెల్లెమ్మలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నారన్నారు.ఎన్నికల సమయానికున్న డ్వాక్రా రుణాలను నాలుగు విడతలుగా మాఫి చేస్తామని చెప్పి నేటితో సంపూర్ణంగా ఆ హామీని నెరవేర్చారన్నారు. లక్కిరెడ్డిపల్లె మండలంలో వైఎస్ఆర్ నాల్గవ విడత క్రింద 436 సంఘాలకు రూ 3.07 కోట్లు లబ్ది చేకూరిందన్నారు.వేల కోట్ల రూపాయలను నేరుగా ప్రజల ఖాతాలలో జగన్ ప్రభుత్వం జమ చేయడం చరిత్రాత్మకమన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ ,108,104 ,ఫీజు రీయంబర్స్ మెంట్ తదితర ఎన్నో పథకాలు ను పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు.




నాలుగన్నరేళ్ల కాలంలోనే సీఎం జగన్ సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థ, అమ్మఒడి, చేయూత, ఆసరా,విద్యా దీవెన, వసతి దీవెన తదితర పథకాలును అమలు చేశారన్నారు.ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే జగన్ ప్రభుత్వంపై దుష్ట చతుష్టలు చేస్తున్న దుష్ప్రచారాలును ప్రజలే తిప్పికొట్టాలన్నారు.అర్హతే ఆధారంగా పేదలకు మేలు చేస్తున్నందుకా సీఎం జగన్ ను సైకో అని విమర్శిస్తున్నారంటూ ఆయన దుయ్యబట్టారు.జగన్ వైపు ధర్మం, న్యాయం ఉన్నాయన్నారు. చంద్రబాబు పాలన అంతా మోసం,దగా లుతో జరిగింద న్నారు.ధర్మం వైపున నిలబడిన జగన్ కు ప్రజలందరూ అండగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు .ఎన్నికలలో ఇచ్చిన హామీలను చంద్రబాబు నాయుడు నెరవేర్చక ఆన్ లైన్ లో మ్యానిఫెస్టోను లేకుండా చేసిన వ్యక్తి అన్ని అన్నారు.అదే జగన్ నాలుగన్నరేళ్ల పాలనలో 99శాతానికి పైగా హామీలను నెరవేర్చి మాటమీద నిలబడే వ్యక్తిగా పేరొందరన్నారు.వైఎస్ఆర్ ఆసరా నాల్గవ విడతలో లక్కిరెడ్డిపల్లె మండలంలోని 436 సంఘాలకు రూ 3.07 కోట్లు విలువ చేసే మెగా చెక్ ను ప్రజా ప్రతినిధులుతో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అందచేశారు.ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపీపి అంబాబత్తిన రెడ్డయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథ రెడ్డి,ఉప మండల అధ్యక్షులు సమరసింహారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవంగా 4 విడత వైయస్సార్ ఆసరా



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** పట్టణ శివార్లలోని ఎస్ వి కళ్యాణమండపం నందు వైయస్సార్ ఆసరా నాలుగో విడత పండుగ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చంద్రబాబును విమర్శిస్తూ గత ప్రభుత్వ హయాంలో 700 పైగా హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ నెరవేర్చని ఘనత చంద్రబాబుకు దక్కుతుందని అలాగే తన కొడుకు లోకేష్ ఇప్పుడు అమెరికాలో జైల్లో ఉన్నాడని ఏ తప్పు చేయకపోతే నీ కొడుకు అమెరికాలో జైల్ లో ఎందుకు ఉన్నాడని విమర్శించాడు. అలాగే గత ప్రభుత్వ హయాంలో దేవగుడి కుటుంబం నియోజకవర్గానికి చేసింది ఏం లేదని జగనన్న ప్రభుత్వంలో ఈరోజు యర్రగుంట్లలో నాలుగు లైన్ల రోడ్డు గానీ హాస్పిటల్ గానీ స్కూల్స్ గాని పశు వుల హాస్పిటల్ గాని అన్నీ కూడా జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక చేసినవే అని విమర్శించారు.ఈ రాష్ట్రంలో వాలంటరీ వ్యవస్థ అద్భుతంగా పనిచేస్తుందని అని అన్నారు. జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య మాట్లాడుతూ అబద్ధపు మాటలు, మోసపూరిత మాటలతో మోసపోవద్దని డాక్టర్ మహిళలకు సూచించారు. అనంతరం 10 కోట్ల 93 లక్షల మెగా చెక్కును డ్వాక్రా మహిళా సంఘాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి,నగరంలోని వార్డు కౌన్సిలర్లు, ఆయా గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు, డ్వాక్రా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# కిడ్నీ బాధితునికి ఆర్థిక సాయం..

**తంబళ్లపల్లె, మేజర్న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని గుండ్లపల్లి హరిజనవాడకు చెందిన ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు నాగ మల్లయ్య కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఉన్న విషయం తెలుసుకొని తంబళ్లపల్లి నియోజకవర్గటిడిపినాయకుడుదాసరిపల్లి జయచంద్ర రెడ్డి తన వంతు సహాయంగా ఆసుపత్రిలోచికిత్సకోసం 20000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. నాగ మల్లయ్య కుటుంబ సభ్యులుజయచంద్ర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# కొండారెడ్డి భౌతికకాయానికి నివాళులు

**అంత్యక్రియల్లో పాల్గొన్న టిడిపి నేత సుగవాసి ప్రసాద్ బాబ**

**రాయచోటి, మేజర్ న్యూస్:** రాయచోటి నియోజకవర్గంలో ని సంబేపల్లి మండలం దీన్నెపల్లి లో గురువారం టీడీపీ నాయకుడు కొండారెడ్డి పార్థివదేహానికితెలుగుదేశం జెండా కప్పి నివాళులు అర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్న టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ కొండారెడ్డి తెలుగుదేశం పార్టీ విచ్చేసిన సేవలు ఉన్నారు. ఆయన కుటుంబానికిటిడిపి ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.



# నాయకునికి కావాల్సింది సామర్థ్యం, నిజాయితీ ప్రజలు సత్యం వైపే నిలవాలి

– ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నాయకునికి కావాల్సింది సామర్థ్యం, నిజాయితీ అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని ఛైర్మన్ ఛాంబర్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నాయకునికి కావాల్సింది నిజాయితీ అని, కానీ టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కేవలం అబద్దాలనే నమ్ముకున్నారని, ఆ అబద్దాన్ని కూడా నిజమని నమ్మేలా మసిపూసి మారేడు కాయ చేయడం అతని నైజమని విమర్శించారు. గతంలో వున్న మాజీ ఎమ్మెల్యే లు ఎంవి రమణారెడ్డి, నంద్యాల వరదరాజులరెడ్డి, మల్లెల లింగారెడ్డి, తదితర నాయకులు ఎవరూ అబద్ధమనే ఆయుధంతో రాలేదని, అది కేవలం ప్రవీణ్ కుమార్ రెడ్డి ఒకనికే చెల్లిందన్నారు. ప్రొద్దుటూరు లో ఏ చిన్న సంఘటన జరిగినా తనకే ఆపాదించడం, తాను చేయని అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్నట్లు చెప్పడమే అతని పని అని వివరించారు. వ్యాపారుల పై ఇన్ కం ట్యాక్స్ దాడులు జరిగి తన నియోజకవర్గ ప్రజలు ఇబ్బంది పడితే తనకు లాభమా అని ప్రశ్నించారు. ఎన్నికల నోటిఫికేషన్ రాక మునుపే ఎన్నికల కమిషన్ దాడులు చేయించి సామాన్యులు, వ్యాపారులను ఇబ్బంది పెడితే తాను ప్రశ్నించి, వారికి అండగా నిలి చానని, దానిని కూడా తానే చేయిం చానని, తిరిగి తానే సానుభూతి కోసం వారికి మద్దతిచ్చానని మాట్లాడటం సమం జసంకాదన్నారు. రాజకీయ నాయకుడిగా పదవి నిలుపుకునేందుకు కావాల్సింది సామర్థ్యమేకానీ సానుభూతి ఎంతమాత్రం కాదన్నారు. ఎగ్జిబిషన్ లో ఫ్రీ ఎంట్రీ పెడితే లోపల అధిక ధర లకు విక్రయించారని, దానికి తానే కారణమనడం అవివేకమన్నారు. కరోనా వచ్చిన సమయంలో తాను, తమ వైసీపీ నాయకులు, ప్రభుత్వ అధికా రులే ప్రజలకు భరోసా కల్పించామని గుర్తు చేశారు. ప్రవీణ్ తనపై చేసే వన్ని నిరాధార ఆరోపణలే అని, వాటిని అతనే నిరూపించలేడ న్నారు. నందం సుబ్బయ్య హత్య కేసులో తన ప్రమేయం ఎంత మాత్రం లేదని, తనకు ఆ విషయం తెలియదని, తెలిసి వుంటే ఆపేవాడినని ఈ విషయం చౌడేశ్వరి దేవి వద్ద ప్రమాణం కూడా చేశానని వివరించారు. తాను హింసను ప్రోత్సహి ంచనని, శాంతినే ప్రోత్సహిస్తానని స్పష్టం చేశారు. తాను ఇటీవల ఎక్సైజ్ పోలీసు స్టేషను కు వెళ్లింది కూడా కౌన్సిలర్ రావులకొల్లు అరుణ ఇంటి సమీపంలోని పేద వాడైన తొగట కులస్థుడి కోసమని, అతని తల్లి కర్మకాండ సమయంలో 7 ఫుల్ బాటిల్స్ తీసికొని వెళ్తే ఎక్సైజ్ పోలీసులు పట్టుకుంటే కౌన్సిలర్ భర్త నాగేంద్ర ను ఆశ్రయిస్తే, అతని మాట వినని పక్షంలో తానే స్వయంగా ఎక్సైజ్ పోలీసు స్టేషను కు వెళ్లి వారి తరపున మాట్లాడానని, ఆ సమయంలో దురుసుగా వ్యవహరించానని, తన మాటలకు క్షమాపణ చెప్పానని వివరించారు. ఈ విషయంలో తనపై కూడా కేసు నమోదైందని తెలిపారు. ఓటుకు, ఓటర్లకు రాచమల్లు సదా సేవకుడని తెలిపారు. ఇటీవల మహబూబ్ బాషా అనే వ్యక్తి ని టిడిపి నాయకులుతిప్పిరెడ్డిపల్లె దస్తగిరి, అతని కుమారుడు వారికి గతంలో రావాల్సిన బాకీ విషయంలో దాడి చేసి, కిడ్నాప్ చేశారని, ఈ విషయమై మహబూబ్ బాషా కుటుంబ సభ్యులు ఫిర్యాదు తో పోలీసులు వారిని స్టేషన్ కు పిలిపిస్తే తిరిగి స్టేషన్ లో కూడా వారిపై దాడి చేశారని, తిరిగి వీరిపైనే కేసు నమోదు చేయలేదని ప్రవీణ్ స్టేషన్ లో నియమావళిని అతిక్రమించి నిరసన వ్యక్తం చేయడం దారుణమన్నారు. రాచమల్లు రాజ్యాంగం అంటారని, పోలీసులు తన మాటే వింటారని, అందులో భాగంగానే అతనిపై అక్రమ కేసులు నమోదు చేశారని పేర్కొనడం సరికాదని, ప్రవీణ్ లోకేష్ మాట విని టికెట్ కోసం కేసులు పెట్టేలా చేస్తున్నారని విమర్శించారు. జిల్లా ఎస్పీ, పోలీసులు నిష్పక్షపాతముగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. కావున ప్రజలు రెండు కన్నులతో ప్రవీణ్ అబద్దాలను గుర్తించాలని కోరారు. ప్రజలు నిజానిజాలు తెలుసుకుని సత్యం వైపు నిలవాలని, పోలీసులు నిష్పక్షపాతముగా వ్యవహరించి తప్పు చేసిన వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని వివరించారు.

# నాగవరంలో క్యాన్సర్ శిబిరము విజయవంతం

ముఖ్య అతిథులుగా బత్యాల,సాయి వికాస్ రెడ్డి హాజరు





**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కీర్తి చేసులైన తన తండ్రి పుల్లయ్య జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన క్యాన్సర్ ఉచిత శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జ్ బత్యాల ప్రారంభించారు బత్యాల మాట్లాడుతూ నరసింహ ప్రసాద్ యువకుడు ఉత్సాహవంతుడు ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్నవాడు చిట్వేలి మండలంలో క్యాన్సర్ వ్యాధి భయంకరమైనది కాదు దానికి కూడా మందులు ఉన్నాయి. ఎంతోమంది పేదవారు బయట ప్రాంతాలకు వెళ్లి సంబంధిత టెస్టులు చేయించుకోలేని వారికి నరసింహ ప్రసాద్ ఏర్పాటు చేసిన ఈ శిబిరము ఎంతో ఉపయోగకరంగా ఉం టుందని ఆయన అన్నారు. సేవా కార్యక్రమాలకు కెరాఫ్ అడ్రస్‌గారూపానంద రెడ్డి ఫౌండేషన్ ఉన్న విషయం అందరికీ తెలిసినదే రూపానంద రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ నరసింహ ప్రసాద్ ఇతరులను నొప్పించనీ మనస్తత్వం అని తన తండ్రి గారికి జ్ఞాపకార్థం ఇలా ఏర్పాటు చేయడం చాలా మంచి పరిణామం అన్నారు.రాష్ట్ర సాంస్కృతిక విభాగం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ తన తండ్రి చిన్న పుల్లయ్య గారు చిట్వేలి కోడూరు పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ డాక్టర్ గా పనిచేశాడు. ఉద్యోగ ధర్మంలో ఎప్పుడూ కూడా నీతిగా నిజాయితీగా ప్రజలకు సేవ చేసేవాడు ఆయన కడుపున పుట్టిన మేము ఆయన జ్ఞాపకార్థంగా క్యాన్సర్ శిబిరాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించి ఏర్పాటు చేశామని దీనిని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు . పెద్దలు బత్యాల జంగల్ రాయలు మరియు రూపానంద రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ సాయి వికాస్ రెడ్డి కార్యక్రమానికి రావడం చాలా మంచి పరిణామనే ఆయన అన్నారు ప్రజలకు ఇంకా ఎన్నో మంచి సేవా కార్యక్రమాలు చేయాలని అది తన అభిమతమని కచ్చితంగా ప్రజలకు తన ఊపిరి ఉన్నన్ని రోజులు మంచి చేస్తానని ఆ దశగా అడుగులు వేయడం మా నాన్నగారు మాకు నేర్పారని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు కాకర్ల సుబ్బరాయుడు అలియాస్ లారీ సుబ్బరాయుడు, బాలు రామాంజనేయ నాయుడు నరసింహులు నాయుడు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ భగవంత్కేసరి,

డ్యాన్స్ రియాలిటీ షో సూపర్ జోడీ ప్రారంభం..

**కడప మేజర్ న్యూస్ :** తెలుగు ప్రేక్షకులకు సరికొత్త కాన్సెప్ట్తో అలరించే జీ తెలుగు ఈ ఆదివారం మరింతవినోదంఅందించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న యాక్షన్ఎంటర్టైనర్ భగవంత్ కేసరి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ఈ ఆదివారం అందిస్తోంది. అంతేకాదు, తెలుగు ప్రేక్షకులను బుల్లితెర, వెండితెరపై అలరిస్తున్న తారలు తమ జోడీతోకలిసి జంటగా తమలోని ప్రతిభను నిరూపించుకునేందుకు సూపర్ జోడీవేదికను అందిస్తోంది జీ తెలుగు. హ్యాట్రిక్ హిట్ భగవంత్కేసరి అలాగే మెగాప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగా పాల్గొని సూపర్ జోడిప్రారంభం, ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, జీతెలుగులో మాత్రమే! ఈ సినిమాలో యాక్షన్, ఎమోషన్స్,కెమిస్ట్రీ అన్నింటి మేళవింపుగా సాగిన భగవంత్ కేసరి సినిమా వరల్డ్ టెలివిజన్ప్రీమియర్గా మీ జీ తెలుగులో ప్రసారంకానుంది. ఈ సందర్భంగా జీ తెలుగు 'బనావో బేటీకో షేర్' కాంటెస్ట్నినిర్వహించనుంది. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన వారు సర్ప్రైజ్ గిఫ్ట్ని పొందుతారు. భగవంత్ కేసరిసినిమా చూడండి. ఈ పోటీలో మీరు కూడా పాల్గొనండన్నారు..

# వికలాంగునికి హైజన్ కిట్ పంపిణీ

జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ స్పెషల్ ఆఫీసర్ శివ శంకర్ రెడ్డి..



**కడప మేజర్ న్యూస్ :** అందరూ బాగుండాలి అని ఉద్దేశంతో ప్రకృతి వైపరీత్యా బాధితులు వికలాంగునికి హైజన్ కిట్ పంపిణీ చేయడం జరిగింది ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కడప జిల్లా స్పెషల్ ఆఫీసర్ శివ శంకర్ రెడ్డి అన్నారు, గురువారం ప్రకృతి వైపరీత్యా బాధితులైన వికలాంగునికి సహాయం చేయడంలో సంతోషంగా భావిస్తున్నానని అన్నారు, సొసైటీలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంగా ఒకరికి ఒకరు సహాయపడాలని తెలిపారు, అలాగే రక్తదానం చేయడంలో యువత ముందుకు రావాలని పేర్కొన్నారు, రక్తదానం చేయడంవల్ల మరొకరి ప్రాణం కాపాడిన వారు అవుతారని తెలియపరిచారు..

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో అమూల్యమైందన్నారు

– ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి వెల్లడి




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో అమూల్యమైందని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశపౌరులకు ఓటు అనేది ప్రాథమిక హక్కు అని,ఎన్నికలలో దీనిని బాధ్యతగా వినియోగించుకోవాలన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డెప్పరెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థిని, విద్యార్థులే రేపటి ఓటర్లన్నారు. ఓటర్ల భావి భారత నిర్మాతలని వెల్లడించారు. రాజ్యాంగం దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందన్నారు. కావున 18 సంవత్సరాలు నిండిన యువతీ,యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,కళాశాల అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# తాళ్లతో బంధించిన వారిపై కేసు నమోదు..



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లె మండలం కోటవారిపల్లి పంచాయతీ అడవిలోపల్లిలో బుధవారం రాత్రి రామసముద్రం మం డలం, ఎగువ నల్లప్ప గారిపల్లి, బొంపల్లి గ్రామాలకు చెందిన ముగ్గురిని తాళ్లతో కట్టేసి నిర్బంధించారు. అంతటితో ఆగకుండా చితకబాదినట్లు తెలిపారు. ఈ ఘటనపై స్పందించిన పలువురు చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న గ్రామస్థుల తీరును తప్పు బట్టరు. పోలీసులు రంగ ప్రవేశం చేసి వాస్తవం ఏమిటన్నది తెలుసుకొని కేసు దర్యాప్తు చేస్తోన్నారు.

# ఆంధ్ర ప్రాంతము మొగలాయి చక్రవర్తుల ఆధీనంలో ఉండేది...



### నేడు 75వ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ భారత దేశములో తన ప్రాముఖ్యాన్ని సంతరించుకొని నలుమూలల ఆధికారాన్ని చేలా ఇస్తూన్న కాలములో అనగా 1740 సంవత్సరాల ఆంధ్ర ప్రాంతము మొగలాయి చక్రవర్తుల ఆధీనములో వుండేది ఢిల్లీ లో వుండే మోగలాయి చక్రవర్తి రాజ్యాధికారాన్ని కల్గి వుండే వారు. కాని 1724లో దక్కన్ ముబేదార్ అయిన నిజాం నవాబు హైదరాబాద్ రాజధానిగా ఏలుతూ షేక్కర్ ఖేడ్లా యుద్ధములో తన వైస్ రాయి పదవికి ముప్పుగా వున్నా ముఖారిస్ ఖాన్ ను ఓడించి దక్కన్ లో నీజాం వంశీయులు వంశ పారం పర్య పాలనకు గట్టి పునాదులు వేశారు. ఈ విజయం వలన ఆంధ్ర నిజం పరిపాలన భాగములో భాగం అయినది.ఆంధ్ర భూ బాగాన్ని పరిపాలన సౌలభ్యం కోసం నీజాం నవాబ్ ఎన్నో సర్కారు ప్రాతాలుగా విభజించాడు. గంజం నుండి నెల్లూరు వరకు గల ప్రాతాలను చేకా కోల్, రాజమండ్రి, ఏలూరు, గుంటూరు, కొండవల్లి సర్కారులు గా విభజించి ప్రతి సర్కారుకు ఒక పౌజ్ దార్ ను నియమించినాడు. ఇప్పటి నెల్లూరు మరియు చిత్తూరు నైజం కు సామంతుగా ఆర్కాట్ నావాబు ఆధీనములో ఉండేది. రాయలసీమ జిల్లాలు అయిన కడప, కర్నూల్, మరియు అనంతపురం, ఆదోనిలు కూడా నీజాం నియమించిన వారి సంస్థానదీషులు అధికారములో ఉండేవి. ఈ సంస్థానాలు అన్నియు మిలటరీ మరియు సివిల్ ఆదికారాలు కలిగి ఉండేవి. నీజాం రాజ్యములోని ఆంధ్ర ప్రాంతములలో ఈ నవాబులు పొలి గార్లు రాజాలు మరియు కోస్తా జిల్లాలలో జమిందార్లు ఏంతో మంది వుండేది వారు వీరంతా పన్నులు వసూలు చేసి వారి పై ఆధికారులకు అంటే నిజాం నియమించిన నవాబులకు కాని పౌజ్ దార్లకు గాని అట్టి పన్నులు కట్టవలసి ఉండేవి. వారి వారి ఖర్చులకు గాను కొంత భాగం మిగుల్చుకొనే అధికారం కలిగి వుండే వారు అయితే ఏ కొన్ని సందర్భాలలోనూ వారు ఈ విదముగా వసూలు చేసిన పన్నుల పై అధికారులకు ముట్ట జెప్పే వారు. ఎక్కువ సందర్భాలలో వసూలు చేసిన పన్నులను జమ చేసే వారు కాదు. ఈస్ట్ ఇండియా కంపెనీ ఆంధ్రను ఆక్రమించి తమ అధీనం చేసుకోవడం రెండు దశలలో జరిగిందని చెప్పవచ్చుమొదటి దశ 1744 నుండి 1763 వరకు జరిగినది. ఆ మధ్య కాలములో ఇంగ్లీష్ వారు ఫ్రెంచ్ వాండ్ల మధ్య ఆధిపత్యానికి యుద్ధాలు జరిగినవి. ఈ కాలములో కూడా స్వదేశిరాజులు అట్లు బ్రిటిష్ వారోకో లేక ఫ్రెంచ్ వారికో సామంతులుగా వుండి నిమిత్త మాత్రులుగా మాత్రమె పాత్రను నిర్వహించినారు. 1763 వరకు ఫ్రెంచ్ వారు తమ ఆధిపత్యాన్ని కోల్పోయినారు ఇక రెండవ దశ ను ఇంగ్లీష్ వాళ్ళ గెలుపు కాలముగా మాత్రమె చెప్ప వచ్చు. 1799 లో జరిగిన నాల్గవ మైసూరు యుద్ధములో బ్రిటిష్ వారి ఆధిపత్యం మరింత పటిష్టమైనది. ఈకాలములో బ్రిటిష్ వారు భారత రాజులతో సంస్థానా దీశుల పై నేరుగా యుద్ధం ప్రకటించి వారిని తమ ఆధీనములోనికి తెచ్చుకున్నాము. పై విధముగా తమ ఆధీనములో తెచ్చుకున్న రాజ్యాలలో మైసూరు సుల్తాన్ మరియు నిజాం నవాబు ముఖ్యమైన వారు 1800 సంవత్సరము బ్రిటిష్ వారు గెలుపులతో కూడిన ఆక్రమణలను పూర్తి చేశారు ఇంకా 1800 నుండి 1836 వరకు తమ ఆధిపత్యాన్ని పదిల పరచుకున్నారు. ఈ మధ్య కాలములో ఎదురు తిరిగిన రాజా లను, జమిందార్ల ను అణగ త్రొక్కి శిస్తులు సక్రమముగా కట్టే అన్ని చర్యలు బ్రిటిష్ వారు తీసుకున్నారు. పలు జమిందార్లు, రాజులు, బ్రిటిష్ ను వ్యతిరేఖించిన వారి ప్రాభాల్యం దృష్ట్యా తల వంచక తప్ప లేదు1767,1863 మధ్య కాలములో బ్రిటిష్ వారిని ధైర్యముగా ఎదుర్కొని స్వాతంత్ర్య జ్వాలాలు రేపిన కొద్ది మంది రాజాలలో, జమిందార్ల లో గంజాం జమిందారు, విశాఖపట్నం రాజాలు మరియు ఇతర సర్కారు జిల్లాల జమిందారులు ముఖ్యమైన వారిగా చెప్ప వచ్చును .పర్ల కిమిడి రాజాలు కూడా తమ స్వాతంత్ర్యాన్ని ప్రకటించు కున్నారు. ఆలస్యముగా నైన చికాకోల్ సార్కారులు ఇచ్ఛా పురం రాజ్యములో బ్రిటిష్ వారిని ఎదురించి వారికి శిస్తులు కట్టడానికి తిరస్కరించడం కూడా చరిత్రలో చెప్పుకో దగ్గ ధైర్యముతో కూడుకున్న బ్రిటిష్ వ్యతిరేఖ చర్య గా భావించ వచ్చును విజయనగరం మరియు ప్రతాప గిరి రాజులు కూడా బ్రిటిష్ ను వ్యతిరేకించడములో స్వదేశి జాలలో, జమిందారు లలో పాలేగార్లలో చైతన్యం స్ఫురించి ఎన్నో సంస్థానలలో బ్రిటిష్ వ్యతిరేక పవనాలు వీచాయిఅదే విధముగా గోదావరి ప్రాంతములలోని జమిందారులు, ముఖ్యముగా పోలవరం, కొత్తపల్లి జమిందారులు, పెద్దాపురం, పిఠాపురం, కొత్త రామ చంద్ర పురం, మొగులూరు రాజులు మరియు కృష్ణ, గుంటూరు జిల్లాలు మరియు ఒంగోలు జమిందారులు, నూజివీడు, జమిందారులు పల్నాటి రాజులు మరియు రాయలసీమ ప్రాంతములోని నిజాం నవాబు ఆధీనములో వున్నా దాదాపు 80 పాలెగార్లు తమ తమ స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొని బ్రిటిష్ వారిపై ద్వజంప్రకటించారు. బ్రిటిష్ వారి ఎత్తు గడలు వారికున్న వనరులు ఆధిక్యతల మూలముగా వారి ప్రయత్నాలు ఫలించ లేదు. ఈస్ట్ ఇండియా కంపెనీ దుష్పరిపాలన నుండి ప్రజలను కాపాడటానికి ఎన్నో ప్రయత్నాలు జరిగిన స్వదేశీ రాజులు, జమిందారులు ఐకమత్యం అయిన ప్రయత్న లోపల వల్లనే నని బ్రిటిష్ నయ వంచకుల కుటిల రాజ నీతి వల్లనేమి పరిపాలన లోపం వలన ప్రజలలో ప్రబలిన పేదరికం వాళ్ళ నేని ఈ ప్రయత్నాలు సపలికృతం కాలేదు. కాని స్వతంత్ర్య సమర ప్రారంభానికి ఆ తిరుగు బాటు బీజాలు నాటాయి అని నిస్సంకోచముగా చెప్పవచ్చు. ఈ విధముగా భారత స్వతంత్ర సంగ్రామం మొదలై స్వాతంత్ర్య సమ పార్జనకు ఏంతో మంది స్వాతంత్ర్య సమర యోధులు బ్రిటిష్ వారితో పోరాడి స్వాతంత్ర్యాన్ని సంపాదించి పెట్టినారు .కడప జిల్లాలో అనేక మంది స్వాతంత్ర్య సమర యోధులు అయిన టేకూరు సుబ్బా రావు, కడప కోటి రెడ్డి, చావ్వా బాలి రెడ్డి, రాణవ సీత రామయ్య, సింగం శివా రెడ్డి మొదలగు స్వాతంత్ర్య సమర యోధులు తమ ప్రాణాలను కూడా లెక్క చేయక స్వాతంత్ర్య ఉద్యమం కోసం పోరాడినారు . ఈ సమాచారం సేకరించేవారు..టేకూరు సురేష్ కుమార్ జనరల్ సెక్రటరీ, ఆంధ్ర ప్రదేశ్ స్వాతంత్ర్య సమర యోధుల వారసుల సంఘం ఫ్లాట్ నెంబర్ 504, కావేరి రెసిడెన్సీ, పొట్టిపాడు రోడ్డు, ప్రొద్దుటూరు, కడప జిల్లా.



చిన్నమండెం మేజర్ న్యూస్ : చిన్నమండెం మండలం, శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన భార్గవి అనే పై మహిళా తన ముగ్గురు పిల్లలతో పాటు అదృశ్యమైనట్టుగా ఆమె తల్లి కృష్ణవేణి ఫిర్యాదు చేసినది,భార్గవి, తన ముగ్గురు బిడ్డలతో ( రూపేష్ 7 సం., చరిష్మా, 05 సం.,, నిష, 03 సం.,) అత్తగారి ఇల్లు అయిన చాకిబండ కుమ్మరిపల్లికి వెళ్తానని చెప్పి, కాలనీ నందు 23/1/2023 వ తేదీన సాయంత్రం మూడు గంటల సమయంలో శ్రీరామ కాలనీ నుండి ఆటోలో వెళ్తూ ఉన్నప్పుడు చివరిసారిగా చూసినట్లుగా తల్లి చెబుతూ ఉన్నది.ఈమె భర్త కువైట్ నందు ఉంటుండగా, అదే దినమున అత్తగారింటికి చేరి అక్కడ తోడికోడలు, అత్తగారితో గొడవపడి, రాత్రి 7 గంటల సమయంలో అంగడికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగినట్లుగా తెలియచున్నది.భార్గవి తల్లి కృష్ణ వేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చిన్న మండెం పోలీసు వారు దర్యాప్తు చేస్తున్నారు.పై వారి ఆచూకీ తెలిసినవారు, చిన్నమండెం పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరు.

## 16 మద్యం బాటిళ్లు స్వాధీనం

**రాజుపాళెంమేజర్ న్యూస్:** మండల పరిధిలోని గాదె గూడూరు గ్రామానికి చెందిన గజ్జల శ్రీనివాసులు అనే వ్యక్తి నుండి 16 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లుగురువారంరాజుపాళెం ఎస్ ఐ పి. తులసి నాగప్రసాద్ తెలిపారు. మద్యంబాటిళ్లనుస్వాధీనంచేసుకునికేసునమోదుచేశామన్నారు ఎక్కడైనా అక్ర మంగామద్యంఅమ్మకాలుసాగిస్తేకఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు